సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

గురువారం 4-1-2018

పంతం.. పది సొంతం



పదో తరగతి పరీక్ష విద్యార్థి జీవితానికి గమ్యాన్ని నిర్దేశిస్తుంది. ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ పరీక్ష కాలంలో ఒత్తిడికి లోనవకుండా పంతంతో.. ప్రణాళికతో చదివితే పది పాయింట్లు సులువుగా సాధించవచ్చని సబ్జెక్టు నిపుణులు అవగాహన కల్పించారు.

11లో

రైతు సంక్షేమమే ధ్యేయం

- 40టీఎంసీల నీటితో సస్యశ్యామలం చేస్తున్నాం
- పండ్ల తోటలు ఎండిపోకుండా చూస్తాం
- పులివెందుల జన్మభూమి సభలో సీఎం చంద్రబాబు



పులివెందుల జన్మభూమి సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

2లో

ప్రజా సమస్యలు ప్రస్తావించేందుకే జన్మభూమి

- అడుగడుగునా పోలీసుల అడ్డంకులు
- ప్రభుత్వ తీరుపై ఎంపీ ఫైర్

పులివెందుల : ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకే జన్మభూమి – మా ఊరు గ్రామసభలు అని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జన్మభూమి–మా ఊరు గ్రామసభలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రజా సమస్యలు ప్రస్తావిస్తుండగా.. మైక్ కట్ చేశారు. అనంతరం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలు జరిగే తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రతిపక్షం నుంచి ఒక ప్రజాప్రతినిధి వచ్చి సమస్యలు విన్నవిస్తుంటే వినే ఓపిక ఈ ప్రభుత్వానికి లేకపోవడం చాలా బాధాకరమన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించిన తర్వాత పులివెందులలో

- మిగతా 10లో▶

మంత్రుల ఆపసోపాలు

- ముఖ్యమంత్రి వద్ద మార్కులు కొట్టే యత్నం

లింగాల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో చేసిన పనులను అడ్డుపెట్టుకుని ప్రజలను మభ్యపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు, టీడీపీ నాయకులు ఆపసోపాలు పడ్డారు. బుధవారం పులివెందుల నియోజకవర్గంలోని పార్నపల్లె చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద గండికోట లిఫ్ట్ ఇరిగేషన్‌కు జలహారతి ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షనేతను, ఆయన కుటుంబాన్ని పరోక్షంగా విమర్శించారు. పులింవెందుల ప్రాంత ప్రజలను అవమానపరిచే విధంగా

- మిగతా 10లో▶

బాబు తీరే వేరయ్యా..

- చెప్పేదొకటి.. చేసేది మరొకటి..
- ప్రొటోకాల్‌కు తిలోదకాలు
- సీఎం సభలో రౌడీ షీటర్ హల్‌చల్



ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా మైకును లాక్కునేందుకు యత్నిస్తున్న టీడీపీ కార్యకర్త, రౌడీషీటర్ ఎ.విజయకుమార్‌రెడ్డి(వృత్తంలో)

సాక్షి, కడప : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పే మాటలకు.. చేసే పనులకు పొంతన లేకుండా ఉంటోంది. ఇక్కడ రాజకీయాలకు తావు లేదు.. జన్మభూమి మాత్రమే సాగుతోందని ఆర్భాటంగా చెబుతున్నా.. అక్కడ కనిపిస్తున్న నేతలతో సహా చాలామంది ఓడిపోయిన తమ్ముళ్లు వేదికపై ఉండటం విశేషం.ప్రతి దానికి బాబు ఏదో ఒకటి చెబుతూ నిజాయితీగా వెళుతున్నట్లు నటించినా.. కొన్ని దృశ్యాలు మాత్రం వాటిని సజీవంగా నిలుపుతున్నాయి.బుధవారం పులివెందులలోని ద్యాన్‌చంద్ క్రీడామైదానంలో జరిగిన జన్మభూమి – మా ఊరు గ్రామసభలో సీఎం చంద్రబాబు సాక్షిగా అధికారులు ప్రొటోకాల్‌కు తిలోదకాలు ఇచ్చారు. ప్రొటోకాల్ ప్రకారం మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు ఇతర ప్రజాప్రతినిధులను గ్రామసభ వేదికపై ఆశీనులు కావాలి.. కానీ వేదికపై ఎలాంటి పదవులు లేని, రౌడీషీటర్లు ఆశీనులయ్యారు. వీరిని చూస్తున్న అధికారులు కేవలం ప్రేక్షకపాత్ర పోషించారు. సాక్షాత్తూ ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సభలో ప్రజా సమస్యలు ప్రస్తావిస్తుండగా.. పట్టణానికి చెందిన

- మిగతా 2లో▶

కొనసాగిన నిరసనల పర్వం

- జన్మభూమిలో తమ్ముళ్లు, అధికారులను నిలదీసిన ప్రజలు

కడప కోటిరెడ్డి సర్కిల్ : జిల్లాలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండోరోజు కూడా నిరసనలు, నిలదీతలలు కొనసాగాయి. ఒకచోట రుణమాఫీపై నిలదీస్తే...మరోచోట పింఛన్లు రావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో సమస్యలు పరిష్కరించలేని జన్మభూమి కార్యక్రమం ఎందుకంటూ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గోపాలస్వామి బహిష్కరించారు. 6వ వార్డులో సీపీఐ నాయకులు గతంలో ఇచ్చిన అర్జీలకే దిక్కులేదని, అలాంటపుడుఈ సభలు ఎందుకని నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వ తీరుపై సామాన్య, మధ్య తరగతి ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నామని, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకునే వారు లేరని టీడీపీ నాయకులు, అధికారుల ఎదుట వాపోయారు.

సేఫ్‌గా..‘ముగ్గు’లోకి..!

- ‘చైన్‌లింక్ విధానం’లో జనాలతో ‘షాపింగ్’...!!
- కూలీలు, నిరుద్యోగులే టార్గెట్...!!!

కడప అర్బన్: చైన్ లింక్ విధానంతో ఇప్పటి వరకు అనేక ఆర్థిక మోసాలను చూశాం. ఇప్పుడు కొత్తగా మరో ఆన్‌లైన్ సంస్థ అత్యంత ‘సేఫ్’గా ప్రజలతో ‘షాపింగ్’ చేయించి మోసం చేస్తోంది. జిల్లాలో అనేకమంది బాధితులు ఉన్నారు. మనిషికి అతి సహజంగా ఉండే ఆశనే పెట్టుబడిగా పెట్టి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి....ఢిల్లీకి చెందిన ఆన్‌లైన్ సంస్థ దీనిని నడుపుతోంది. మన రాష్ట్రంలో ఎక్కడా దీనికి శాఖలు, కార్యాలయాలు లేవు. జిల్లాలో కొందరు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి కార్యకలాపాలను నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేదలు, డ్వాక్రా

- మిగతా 10లో▶



ఆర్మీ ఎంపికల సందర్భంగా అభ్యర్థుల పరుగుపందెం

- విజయమే లక్ష్యంగా..

16లో

వైఎస్ఆర్ జిల్లా | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

అఫిలియేషన్ ప్రక్రియలో కళాశాలలపై చర్యలు

- వైవీయూ అధికారుల వెల్లడి

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ అనుబంధ కళాశాలలకు సంబంధించిన అఫిలియేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలోని ఆరు డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకున్నట్లు వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. చంద్రయ్య పేర్కొన్నారు. వివిధ కారణాలతో ఆరు కళాశాలలపై చార్జెస్ సర్వ్ చేశామన్నారు. సంబంధిత కళాశాలల నుంచి వివరణ అందిన తర్వాత వైవీయూ వైస్ చాన్సలర్ నిర్ధేశానుసారం ఎస్వీయూ సీడీసీ డీన్ రామకృష్ణ, వైవీయూ నానోటెక్నాలజీ ప్రొఫెసర్ ఆచార్య శంకర్‌లతో కూడిన కమిటీ వేశామన్నారు. కమిటీకి ప్రజెంటింగ్ ఆఫీసర్‌గా వైవీయూ సీడీసీ డీన్ ఆచార్య షావలీఖాన్‌ను నియమించామన్నారు. కమిటీ చార్జెస్ సర్వ్ చేసిన కళాశాలల యాజమాన్యాలతో ముఖాముఖి మాట్లాడి, విచారణ జరిపి తుది నివేదిక వైవీయూ ఉపకులపతికి ఇచ్చినట్లు తెలిపారు. కమిటీ ఇచ్చిన సిఫార్సుల మేరకు ఆరు కళాశాలలపై చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

4 నుంచి 8వ లక్షల వరకు పెనాల్టీ..

కమిటీ నివేదికలో కళాశాలలు అఫిలియేషన్ ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చి విశ్వవిద్యాలయాన్ని తప్పుదోవ పట్టించారని స్పష్టంగా పేర్కొందని రిజిస్ట్రార్ తెలిపారు. కమిటీ సిఫార్సుల మేరకు ఆరు కళాశాలలకు 4 లక్షల నుంచి 8 లక్షల వరకు పెనాల్టీ విధించినట్లు ఆయన తెలిపారు. ప్రతి కళాశాల చార్జెస్ సర్వ్ చేసిన నోటీసులలో పేర్కొన్న లోపాలను సరిచేసుకుని పూర్తిస్థాయిలో 2018–19 సంవత్సరంలో నిర్వహించే అఫిలియేషన్ ప్రక్రియకు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని నిబంధన విధించినట్లు ఆయన వివరించారు.

పారదర్శకంగా నిర్వహించాం..: వైస్ చాన్సలర్

అఫిలియేషన్ ప్రక్రియ అన్నది కేవలం ఒక పరిపాలన సంబంధ వ్యవహారమని.. దీనివల్ల విద్యార్థులకు నష్టం కలగకుండా, విద్యాసంవత్సరానికి ఎటువంటి భంగం కలగకుండా వ్యవహరించామని వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. వైవీయూ అఫిలియేషన్ ప్రక్రియలో తప్పుడు సమాచారమిచ్చి అధికారులను, విశ్వవిద్యాలయాన్ని తప్పుదోవ పట్టించినందుకు కళాశాల యాజమాన్యాలపై అత్యంత పారదర్శకమైన రీతిలో చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం



సీబీఆర్ వద్ద జలహారతి నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు, తదితరులు

సాక్షి, కడప : రైతులకు సంబంధించి రుణమాఫీ చేశాం.. ఇంకా అవసరాలను బట్టి ప్రభుత్వం అన్నివిధాలా రైతు సంక్షేమానికి కృషి చేస్తోంది.. ప్రాజెక్టుల పూర్తితో నీరు తీసుకొచ్చాం.. ప్రస్తుతానికి 40టీఎంసీలు వచ్చినట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం పులివెందులలో జన్మభూమి – మా ఊరు సభనుద్దేశించి సీఎం ప్రసంగిస్తూ సుమారు 40టీఎంసీల నీటిని తీసుకొచ్చిన పవిత్రమైన రోజు అని.. జిల్లాను సస్యశ్యామలం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గండికోట నుంచి సీబీఆర్‌కు 5లిఫ్టల ద్వారా నీరు తెచ్చినట్లు వెల్లడించారు. పులివెందుల ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అత్యంత బెస్ట్ కంపెనీలను తీసుకొచ్చి మార్కెట్ చేయిస్తామన్నారు. పులివెందుల నియోజకవర్గంలో పండ్ల తోటలు ఎండిపోకుండా చూసుకునే బాధ్యత నాదేనని తేల్చి చెప్పారు. 2019 నాటికి సుమారు అందరికీ ఇళ్లలు కట్టించేందుకు ఒక పథకం ప్రకారం ప్రభుత్వం ముందుకుపోతోందన్నారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్, టీవీ, మొబైల్ ద్వారా ఇంటర్నెట్ ఇస్తున్నామని.. దాన్ని వాడుకోవాలే తప్ప.. దానికి అడక్ట్ కాకూడదని వివరించారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని.. పేదవాడి జీవన ప్రమాణాల మెరుగుకు చర్యలు చేపడుతున్నట్లు సీఎం వివరించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆర్థిక ఇబ్బందులలో నిలదొక్కుకున్నా.. ఇప్పుడిప్పుడే ముందుకు వెళుతున్నామని.. అన్ని సమస్యలు పరిష్కారనని సీఎం చెప్పారు.అధికారులెవరైనా పనిచేయకపోతే 1100 అనే నంబర్‌కు కాల్ చేస్తే నేరుగా ఫిర్యాదులు తీసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం జన్మభూమి – మాఊరు ప్రొగ్రాం అధికారి సునీత మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమ, ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిల తోపాటు కలెక్టర్ బాబురావునాయుడు, విప్‌లు మేడా మల్లికార్జునరెడ్డి, రామసుబ్బారెడ్డి, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ లింగారెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి, టీడీపీ రాయలసీమ శిక్షణా శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు, మాజీ ఎమ్మెల్యేలు వరదరాజులరెడ్డి, వీర శివారెడ్డి, బ్రహ్మయ్య, పుత్తా నరసింహారెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తాం

కడప అగ్రికల్చర్/లింగాల : రైతులు తరతరాలుగా కరువుతో అల్లాడుతున్నారు. బంగారు పంటలు పండే భూములు ఉన్నా సాగు నీరులేక ఎడారిగా ఉంటోంది. అటువంటి భూముల్లో సిరులు పండేలా చేసి రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. లింగాల మండలం పార్నపల్లె చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమీపంలో గండికోట నుంచి కృష్ణాజలాలను తీసుకొచ్చే ఎత్తిపోతల పథకానికి సీఎం జలహారతి ఇచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఒక ప్రణాళిక తయారుచేసుకుని కృష్ణాజలాలను 5 ఎత్తిపోతల పథకాల ద్వారా తీసుకొచ్చి సీబీఆర్‌లో నింపుతున్నామని తెలిపారు. . వ్యవసాయంలో సుస్థిరత సాధించేందుకు ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేసి రైతుల ఆదాయాన్ని పెంచుతామన్నారు.

వైఎస్సార్ జిల్లాకు 123.5టీఎంసీల నీరు

జిల్లాలో అన్ని పంటలను రక్షించేందుకు 123.5టీఎంసీల నీటిని తీసుకొచ్చామని చెప్పారు. అలాగే చిత్రావతిలో 4.5టీఎంసీలు, జీఎన్ఎస్ఎస్‌లో 17.5టీఎంసీలు, కేసీ కెనాల్ 7.5, తెలుగుగంగ 12.5, బ్రహ్మంసాగర్ 8.4, గోరకల్లు 1.2, అవుకు 1.5, గండికోట 2.7, మైలవరం 3.5, వామికొండ 0.3, వెలిగొండ 10.2, సర్వరాయసాగర్ 0.2టీఎంసీలు తీసుకొచ్చి నిల్వ చేశామన్నారు. ఈ నీటితో బంగారు పంటలు పండించుకునేలా, రైతుల ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా చేయడమే తన లక్ష్యమన్నారు. పంటలను దాచుకోవడానికి మండలానికి ఒక గిడ్డంగి స్థాపించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

బాబు తీరే వేరయ్యా..

▶ మొదటిపేజీ తరువాయి

ఒక రౌడీ షీటర్ వేదికపైనే ఎంపీ చేతిలోని మైక్‌ను లాక్కొనే ప్రయత్నం అందరి ఎదుటే కనిపించింది. ప్రజాప్రతినిధులు కానీ వారు సైతం కొందరు.. చంద్రబాబు కూర్చొన్న మొదటి వరుసలోనే కూర్చొన్నారు. ఇదేమని అడిగే అధికారులు లేరు..కాదని చెప్పేవారు లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగింది. వేదికపై మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బ్రహ్మయ్య, వీరశివారెడ్డి, టీడీపీ నేతలు పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వాసు కూర్చొన్నారు. పులివెందుల అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్‌గా నమోదైన ఆకుల విజయ్‌కుమార్‌రెడ్డి హల్‌చల్ చేయడం జరిగింది. సాక్షాత్తూ సీఎంతోపాటు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలోనే ఈ తంతు జరగడం విస్మయానికి గురి చేసింది. చంద్రబాబుకు ఒక న్యాయం.. వేరొకరికి మరొక న్యాయమా అని సభకు వచ్చిన ప్రజలనుంచి గుసగుసలు వినిపించాయి.

సీఎం బహిరంగ సభకు ఆర్టీసీ బస్సుల వెల్లువ

- 350 బస్సులను పంపిన అధికారులు

కడప అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆర్టీసీ అధికారులు హైరానా చెందారనే చెప్పవచ్చు. అధికార పార్టీ మంత్రులు, ప్రజాప్రతినిధుల ఆదేశాలు, సిఫారసుల మేరకు జిల్లా వ్యాప్తంగా 350 ఆర్టీసీ బస్సులను పంపారు. కడప రీజనల్ పరిధిలోని కడప, పులివెందుల, రాయచోటి, జమ్మలమడుగు, రాజంపేట, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్ డిపోల నుంచి మొత్తం 220, కర్నూలు నుంచి 65, అనంతపురం నుంచి 65 బస్సులను తెప్పించారు. ఆయా గ్రామాలకు ఉదయాన్నే చేరుకుని డ్వాక్రా మహిళలను, ఇళ్ల పట్టాల దరఖాస్తుదారులను, ఫించన్ దారులను, తెల్లరేషన్ కార్డులు కావాల్సినవారిని, వివిధ వర్గాలకు చెందిన వారిని రుణాలిప్పిస్తామని మభ్యపెట్టి మరీ తమ వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు బహిరంగసభకు తీసుకుని వెళ్లినట్లుగా సమాచారం. బహిరంగ సభనుంచి తిరిగి వచ్చే సమయంలో కూడా ఆర్టీసీ బస్సుల్లో వెళ్లిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏపీ ఎస్ఆర్టీసీ కడప రీజనల్ పరిధిలో బుధవారం సీఎం పర్యటన సందర్భంగా సగానికి పైగా ఆదాయం తగ్గినట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కిషోర్ మాట్లాడుతూ సీఎం సభకు బస్సులను పంపినా, ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

నలుగురు గొర్రెల దొంగల అరెస్ట్

సీఎస్‌పురం: గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ప్రకాశం జిల్లా సీఎస్ పురం ఏఎస్ఐ జె.శ్రీను తెలిపారు. వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన కోనేటి చిన్నయ్య, సురసుర రమేష్, మైదుకూరు మండలం సోమయాజులపల్లెకు చెందిన ఓబుగాని నాగయ్య, బి.కోడూరు మండలం మూలవారిపల్లికి చెందిన పెనుగుడి నర్సింహులు ఓ బృందంగా ఏర్పడి గొర్రెల దొంగతనానికి పాల్పడుతున్నారు. మండలంలోని బోడావులదిన్నెలో గత నెల 24న అర్ధరాత్రి గొర్రెలు దొంగతనం చేయబోయారు. గమనించిన గొర్రెల కాపరులు కేకలు వేయడంతో పారిపోయారు. గ్రామానికి చెందిన యన్నం వేణు గత నెల 25న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బోడావులదిన్నెకు చెందిన ఎలికా శ్రీనివాసులు, సీఎస్‌పురానికి చెందిన లాకా కొండలరావులు కూడా తమ గొర్రెలు కనిపించడం లేదంటూ గత నెల 30న పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 11 గొర్రెలను స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ చెప్పారు. నిందితులను కనిగిరి కోర్టుకు తరలించగా జడ్జి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


మృతిచెందిన డేవిడ్

రాజుపాళెం: రాజుపాళెం మండలం వెంగళాయపల్లె–పగిడాల గ్రామాల మధ్య ఓ మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చాపాడు మండలం పల్లవోలుకు చెందిన పల్లవోలు డేవిడ్ (23) అనే యువకుడు మృతి చెందాడు. రాజుపాళెం హెడ్ కానిస్టేబుల్ మారుతీ రావు కథనం మేరకు డేవిడ్ కర్నూలు జిల్లా చాగలమర్రి మండలంలోని నేలంపాడులో ఎనిమిదేళ్ల క్రితం హరిత అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆమె నేలంపాడులో ఉండటంతో పల్లవోలు నుంచి డేవిడ్ వెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున వెంగళాయపల్లె–పగిడాల గ్రామాల మధ్య ఓ మలుపు వద్ద కంపచెట్లలో డేవిడ్‌తోపాటు ద్విచక్ర వాహనం పడి ఉంది. అప్పటికే అతను మృతి చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా, మలుపు వద్ద బైకు అదుపు తప్పి అతను మృతి చెందాడా.. లేక మరేదైనా వాహనం ఢీకొని వెళ్లిపోయిందా అనే విషయం తెలియాల్సి ఉంది.

పాము కాటుకు గురైన బాలిక మృతి


మృతి చెందిన యువలత

సిద్దవటం: పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిద్దవటం మండలం టక్కోలి గ్రామానికి చెందిన మద్దెబోయిన యువలత(12) అనే బాలిక బుధవారం మృతి చెందింది. మద్దెబోయిన సుబ్బరాయుడు కుమార్తె యువలత గత నెల 26వ తేదీన పాము కాటుకు గురైంది. తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. బాలిక స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. సమాచారం తెలుసుకున్న ఎంఈఓ హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు బాలిక మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బైకు ఢీకొని విద్యార్థినికి తీవ్ర గాయాలు


రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాధవికి చికిత్స చేస్తున్న దృశ్యం

రాజంపేట: రాజంపేట పట్టణం మన్నూరు గ్రామ శివార్లలో బుధవారం ఉదయం బైకు ఢీకొనడంతో దొమ్మరాజు మాధవి అనే డిగ్రీ విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. పెద్దకారంపల్లెకు చెందిన ఈమె పట్టణంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలకు వెళుతుండగా మన్నూరు గ్రామ శివార్లలో మునక్కాయపల్లె క్రాస్ వద్దకు రాగానే రాజంపేట పట్టణం నుంచి బోయనపల్లెకు వెళుతున్న బైక్(ఏపీ04ఏజీ7740) ఢీకొంది. విద్యార్థిని తలకు తీవ్ర గాయమైంది. పరిస్థితి విషమించడంతో తిరుపతి ఆసుపత్రికి తీసుకెళ్లారు. కాగా బైకు నడుపుతున్న వెంకటేశ్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేశ్‌నాయుడు తెలిపారు.

సారాజ్యం..!


సారా తయారుచేస్తున్న దృశ్యం

- గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా సారా తయారీ
- పేదల జీవితాలతో చెలగాటం
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

సుండుపల్లి:

పేదల బతుకులను చిన్నాభిన్నం చేసే సారా అమ్మకాలు గ్రామాల్లో జోరుగా సాగుతున్నాయి. మద్యం బెల్టుషాపులను, మూసేయించమని ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం, ఎక్సైజ్‌శాఖ అధికారులు సారా తయారీ, విక్రయాలను నిరోధించడంలో మాత్రం విఫలమవుతున్నారు. పలుగ్రామాల పరిధి లోని వాగులు, వంకలు, నదులు, కొండప్రాంతాలు, అంతగా జనసంచారంలేని ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా సారా తయారీ భారీగా జరుగుతోంది. డిమాండ్‌ను బట్టి సారా తయారీదారులే సరఫరా చేసి పేదల నివాస ప్రాంతాల్లో విక్రయాలను ప్రోత్సహిస్తున్నారు. తక్కు వ ధరకు లభిస్తుండటంతో రోజంతా కష్టపడి వచ్చిన కార్మికులు, కూలీలు సారాను తాగి ఒళ్లు లలతూనం చేసుకుంటున్నారు. చివరికి అనారోగ్యంతో మంచాన పడుతున్నారు.

ఇదీ పరిస్థితి: జిల్లాలోని సుండుపల్లి మండలం నాయినివారిపల్లె, కొలిమివిఒట్ట, వానరాచపల్లి, చిన్నబిడికి, పెద్ద బిడికి, వాయులొడ్డు బిడికి, గుల్లవాండ్లపల్లి, రాగిమాను బిడికి, కతారముడుకు, పరికిబండ బిడికి, సొంటంవారిపల్లె, వీరబల్లి, సంబేపల్లి మండలాల్లోని చిన్న బిడికి, దాసరపల్లె, వంటిళ్లు, పెద్దబిడికి, పరికిబండ బిడికి, దేవపట్ల, గాలివీడు మండలంలోని పందికుంట, వల్లిగళ్లు తాండా, చక్రాయపేట మండలంలోని కల్లూరుపల్లి తాండా, వేంపల్లి, చిన్నమండెం, రైల్వేకోడూరు ప్రాంతాల్లో సారా తయారీ, బట్టీలు విచ్చలవిడిగా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. త్వరలో సంక్రాంతి పండుగ రానుండటంతో సారావిక్రయాలను రెట్టింపుచేసే పనుల్లో తయారీదారులు ఉన్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో తయారీదారులు రెచ్చిపోతున్నారు.

సారాను అరికట్టాలి



సారాతయారీ, విక్రయాలు నిరోధించడంలో అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. దీంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగిస్తున్నారు. వ్యసనపరుల కష్టార్జితం ఇంటికి చేరకుండా అక్రమార్కుల జేబుల్లోకి వెళుతోంది. సారా తయారీ, విక్రయాలను అరికట్టాలి.

– బండి ఈశ్వర్, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఉపేక్షించం

సారా తయారీ, విక్రయాలు, బెల్టుషాపులను అనుమతించేది లేదు. అక్రమ వ్యాపారాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించం. శిక్ష వేసేందుకు కోర్టులకు అప్పగిస్తాం. సమాచారం ఉన్న ప్రాంతాలతోపాటు అనుమానిత ప్రాంతాల్లో నిఘా ఉంచి దాడులు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

– రాధయ్య, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్, కడప

వారి ఆగడాలు అరికట్టండి



పోలీసు స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న లోకాయపల్లె గ్రామ మహిళలు, స్టేషన్ ఎదుటే వాగ్వాదం జరుగుతున్న దృశ్యం

- కర్రలు, రాళ్లతో భయకంపితులను చేస్తున్నారు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన లోకాయపల్లె ఎస్సీ కాలనీ వాసులు

మైదుకూరు టౌన్: మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని పెద్దశెట్టిపల్లె గ్రామంలో ఓ సామాజిక వర్గం పేరు వింటేనే దళితులు హడలెత్తిపోతున్నారు. తమపై దాడులకు తెగబడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు మండల పరిధిలోని జీవీసత్రం లోకాయపల్లె ఎస్సీ కాలనీ వాసులు మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల కథనం మేరకు.. ఇటీవల పెద్దశెట్టిపల్లె గ్రామానికి చెందిన వ్యక్తితో ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు గొడవ పడ్డాడు. దీంతో ఎస్సీలు తమతో గొడవలకు దిగుతారా మీ కత చూస్తామంటూ పెద్దశెట్టిపల్లె గ్రామస్తులతో పాటు, ఎన్.ఎర్రబల్లి, నాగసానిపల్లె, భాగ్యనగరానికి చెందిన ఓ సామాజిక వర్గం వారు గ్రామంలోని వీధుల వెంబడి కట్టెలు, రాళ్లు పట్టుకొని తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. బుధవారం ఉదయం కాలనీకి చెందిన మహిళలు జీవీసత్రంలో చెత్త శుభ్రం చేసేందుకు వెళ్లగా కొంత మంది వచ్చి అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా తమపై కర్రలతో దాడికి యత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై లోకాయపల్లె గ్రామస్తులు బుధవారం పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపి ఎస్ఐ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన దళితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారనే విషయం తెలుసుకున్న కొందరు వ్యక్తులు అక్కడికి చేరుకుని బయటకు రండిరా అంటూ వారిని దూషించారు. స్థానిక సీపీఎం నాయకుడు శివకుమార్ తదితరులు ఎస్సీలకు మద్దతు తెలిపారు. దళితులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.

బైకును ఢీకొన్న మినీ ఆల్విన్

ఇద్దరు దుర్మరణం



ఘటన స్థలంలోనే మృతి చెందిన రత్నమయ్య, తీవ్రంగా గాయపడిన బంకా రవి (మృతి చెందక ముందు)

సిద్దవటం: కడప–చెన్నై ప్రధాన రహదారిలో బుధవారం సాయంత్రం బైకును మినీ ఆల్విన్ ఢీకొన్న ఇద్దరు యువకులు దుర్మరణం చెం దారు. ఎస్ఐ అరుణ్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అట్లూరు మండలం చౌటపల్లె గ్రామానికి చెందిన బంకా రత్నమయ్య(25), బంకా రవి లు బుధవారం బైకులో స్వగ్రామం నుంచి కడపకు బయలు దేరారు. వారు సిద్దవటం మండలం భాకరాపేట దాటుకొని బైబిల్ మిషన్ స్వస్థత శాల సమీపంలోని కొండ మలుపు వద్దకు రాగానే కడప నుంచి మినీ ఆల్విన్ వాహనం మద్యం లోడుతో రైల్వేకోడూరుకు వెళుతూ ఎదురుగా వచ్చి బైకును ఢీకొంది. బైకులో ప్రయాణిస్తున్న రత్నమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. బంకా రవికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతానికి గురైన రైతు మృతి

- ఒకే కుటుంబంలో అన్నదమ్ములు మృతి
- రామాయపల్లెలో విషాదం


మృతి చెందిన చెన్నకృష్ణయ్య(ఫైల్)

పోరుమామిళ్ల: గత నెల 17న పొలంలో విద్యుదాఘాతానికి గురై తిరుపతిలో చికిత్స పొందుతున్న రైతు చెన్నకృష్ణయ్య (38) బుధవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. చెన్నకృష్ణయ్యకు భార్య సాలమ్మ, నవ్య(12), శ్రావణి(9), వంశీ(7) ముగ్గురు పిల్లలున్నారు. చెన్నకృష్ణయ్య మరణవార్త తెలియడంతో రామాయపల్లెలో విషాదం అలుముకుంది. పోరుమామిళ్ల పంచాయతీ రామాయపల్లెకు చెందిన వీఆర్వో చెన్నకేశవులు, చెన్నకృష్ణయ్య అన్నదమ్ములు. పొలంలో కొత్తగా బోరు వేయగా నీరు బాగా పడింది. గతనెల 17న మోటారుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో తీగలు పెద్దలైన్‌కు తగిలి వీఆర్వో చెన్నకేశవులు అక్కడికక్కడే మృతి చెందగా, చెన్నకృష్ణయ్య శరీరం బాగా కాలిపోయింది. తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పొలాన్ని నమ్ముకున్న ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో ఆ కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. చెన్నకృష్ణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దేవాలయ భూముల జాబితా స్థిరీకరణ

కడప కల్చరల్ :

జిల్లాలోని దేవాదాయశాఖ పరిధిలోగల దేవాలయాల భూముల జాబితాను అవసరమైన మేరకు సవరణలు చేసి స్థిరీకరించనున్నామని జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ తెలిపారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ ఈ విషయంగా పలు వివరాలు తెలియజేశారు. దేవాలయాలకు రాష్ట్రంలోని ఇతర అన్ని జిల్లాల్లో ఉన్నట్లే వైఎస్సార్‌జిల్లాలోని ఆలయాలకు కూడా భూములు ఉన్నాయన్నారు. వాటిలో కొన్ని తమ రికార్డుల్లో లేకపోవడం గమనించామన్నారు. ఇందుకోసం రాష్ట్ర అధికారులు సూచన మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. దీన్ని సరిదిద్దేందుకు రాష్ట్ర అధికారులు కొన్ని సవరణలు చేపట్టారన్నారు. తమ శాఖకు సంబంధించి 1908 చట్టం ప్రకారం సెక్షన్ 22 ఏ1సీ ప్రకారం భూములు ప్రైవేటు వ్యక్తుల అనుభవంలో ఉండి అవి తమ శాఖ జాబితాలో లేకుంటే ప్రస్తుతం వాటిని అనుభవిస్తున్న వారు వెంటనే ఆ వివరాలను తమ శాఖకు అందజేయాలన్నారు. ఆ భూములు తమశాఖకు చెందినవని రిజిష్టర్ అయ్యాక తిరిగి చట్టప్రకారం వాటిని అనుభవంలోకి తీసుకురావచ్చన్నారు. ఈ విషయంగా తమ శాఖ పూర్తి పారదర్శకంగా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టిందన్నారు.

కార్యాచరణ

మండల వారీగా తమ శాఖ కార్యనిర్వహణాధికారులను ఈ విషయంగా ప్రత్యేకంగా నియమించిందన్నారు. జిల్లాలోని 733 గ్రామాల్లోని 2462 దేవాలయాలకు సంబంధించిన 18,762 ఎకరాల భూమి ఉన్నట్లు తమ రికార్డుల్లో స్పష్టమైందన్నారు. తమ రికార్డుల్లో ఉన్న భూములు అనధికారికంగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉంటే వారు వెంటనే తమ శాఖ రికార్డుల్లో ఆ వివరాలను పొందుపరిచి తిరిగి చట్టప్రకారం పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ప్రతి గ్రామ చావడిలో నోటీసు అంటించామన్నారు. స్థానికుల్లో ఆ నోటీసులోని వివరాల గురించి ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని రాతపూర్వకంగా సాక్ష్యాధారాలు, తగిన రికార్డులతోసహా తమకు అందజేయాలన్నారు. దీంతో జిల్లాలో గ్రామాల వారీగా తమ ఆలయాల పరిధిలోని ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల గురించి తమకు తెలుపాలన్నారు. ఈ చర్యల ద్వారా జిల్లాలో తమ శాఖకు సంబంధించిన భూముల పూర్తి వివరాలను పారదర్శకంగా తమ వద్ద రికార్డు చేయనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలున్న వారు ఈనెల 11వ తేదీ వరకు జిల్లాలోని 51 మండలాల్లో జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనే తమ శాఖ ఈఓలకు అందజేయాలన్నారు. పొరపాటున ప్రైవేటు వ్యక్తుల భూములు తమ రికార్డులోని ఆలయ భూములుగా నమోదై ఉన్నట్లయితే ఆ వ్యక్తులు ఆ విషయంగా పూర్తి వివరాలు తమకు అందజేయాలన్నారు. వాటిని తాము రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో విరోధాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగాలకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

రేపు జాబ్‌మేళా

కడప కోటిరెడ్డి సర్కిల్ : జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ రెప్రిజెంటేటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆ శాఖ అధికారి రామ్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 19–30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై, డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల వారు తమ ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న సుభద్రమ్మ

చెన్నూరు : ఐతఅర్డీ ఉపాధ్యాయురాలు సుభద్రమ్మ బుధవారం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయిపూలే రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డును విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆ శాఖ ఎస్పీడీ శ్రీనివాస్ చేతులమీదుగా అందుకున్నారు. ఈమె చెన్నూరు ఐదవ వార్డులోని ఐతఅర్డీ కేంద్రంలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తోంది. విద్యార్థుల ఉన్నతికి విశేషసేవలు అందించడంతో అవార్డుకు ఎంపికైంది. అవార్డులో భాగంగా ఆమెకు రూ.10 వేల నగదు పారితోషకం, ట్యాబ్, బంగారు పతకం, ప్రశంసాపత్రం ఇచ్చి శాలువతో సన్మానించారు.

9న సీపీఎస్ రద్దు కోసం ధర్నా

ప్రొద్దుటూరు కల్చరల్ : సీపీఎస్ రద్దు కోసం ఈనెల 9న తాలూకా కేంద్రాల వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి కోరారు. స్థానిక టీబీ రోడ్డులోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 40 లక్షల మంది, రాష్ట్రంలో లక్షా 86వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు సీపీఎస్ పథక పరిధిలో ఉన్నారన్నారు. ఈ విధానం వల్ల ఉద్యోగులకు సామాజిక, ఆర్థికంగా భద్రత లేకుండా పోతోందన్నారు. పదవీ విరమణ చెందిన ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ ఇవ్వడం అనేది ప్రభుత్వాల కనీస బాధ్యత అని 1980లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు.

ప్రవేశాలకు నోటిఫికేషన్ క్యాలెండర్ విడుదల



నోటిఫికేషన్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

కడప కోటిరెడ్డి సర్కిల్ : ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ క్యాలెండర్‌ను జిల్లా ఉప విద్యాశాఖాధికారి జిలానీబాషా, నగర పాలక విద్యాధికారి సుబ్బారెడ్డిలు విడుదల చేశారు. స్థానిక మున్సిపల్ ఉర్దూ బాలుర పాఠశాలలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి చాంద్‌బాషా మాట్లాడుతూ ఆసక్తిగల పదవ తరగతి చదువుతున్న ముస్లిం మైనార్టీ బాలురు తమ పేర్లు ఈనెల 25వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. ఉచిత విద్య కోసం ప్రొద్దుటూరు, రాయచోటిలలో ఈనెల 28వ తేదీన, కడపలో ఫిబ్రవరి 4న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:

ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

నేటి నుంచి శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎన్‌టీఆర్ వైద్యసేవలు


మాట్లాడుతున్నడా.మదన్‌మోహన్‌రెడ్డి.డా.కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరు పట్టణం గాంధీ రోడ్డులోని శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గురువారం నుంచి తెల్ల రేషన్ కార్డు దారులకు ఎన్టీఆర్ వైద్య సేవలు అందించనున్నట్లు హాస్పిటల్ వ్యవస్థాపకుడు మదన్‌మోహన్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎముకలు విరగడం, ప్రమాదాల కేసులు, శస్త్ర చికిత్సలు, థైరాయిడ్, హెర్నియా, వెరికోస్‌వైన్స్(నరాలు ఉబ్బడం), పేగుకు రంధ్రం, మడత పడటం తదితర వ్యాధులకు చికిత్సలు అందిస్తామన్నారు. ఈహెచ్‌ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వర్కింగ్ జర్నలిస్టు సభ్యులకు విరిగిన ఎముకలకు సీ-ఏఎం కెమెరా ద్వారా శస్త్రచికిత్సలు, మోకాళ్ల కీళ్ల మార్పిడి తదితర అన్ని రకాల శస్త్ర చికిత్స అందిస్తామని వివరించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అస్సోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
31.7°/18.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 ప్రైమ్‌షో
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్ష్మీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2




స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హస్టిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 వృషి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేంజరస్ ఖిలాడీ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్



రాష్ట్రంలో ముస్లింలకు రక్షణ కరువు

కడప రూరల్: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ వర్గాలకు రక్షణ కరువైందని కడప సాయిపేట నూరాని మసీదు చైర్మన్ అన్సర్ అలీఖాన్ ఆరోపించారు. బుధవారం స్థానిక తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాజమండ్రిలోని నూరానీ మసీదులో మౌజన్ హత్యకు గురికావడం దారుణమన్నారు. ఈ హత్యను రాష్ట్ర ప్రభుత్వం వక్రీకరిస్తోందని ఆరోపించారు. దోపిడీదొంగ మసీదులో పడితే మౌజన్‌ను ఎందుకు హత్య చేస్తారని, పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని ఎందుకు దగ్ధం చేస్తారని ప్రశ్నించారు. హత్య జరిగిన 48 గంటల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఒకరిని పట్టుకుని ఇతనే ఆ నిందితుడని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొన్ని ఆధారాలను బట్టి ఆ హత్యకు, ఇతనికి ఎలాంటి సంబంధం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటనపై సీబీఐ చేత విచారణ చేపడితే వాస్తవాలు వెలుగు చూస్తాయన్నారు. కాగా, రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ వర్గాలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎండీ రఫీ, జేకే యూత్ అధ్యక్షుడు ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

జన్మభూమి వెలవెల

కడప కార్పొరేషన్:

కడప నగరంలో రెండోరోజు జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు జనం లేక వెలవెలబోయాయి. బుధవారం 2వ డివిజన్‌లోని దేవునికడప, 12వ డివిజన్‌లోని ముత్రాసుపల్లె ఎంపీపీ స్కూల్, 21వ డివిజన్‌లోని నాగరాజుపేట మున్సిపల్ హైస్కూల్, 32వ డివిజన్‌లోని బెల్లంమండీ, 42వ డివిజన్‌లోని నబీకోటలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ముత్రాసుపల్లె జన్మభూమి కార్యక్రమంలో జనం లేక పాఠశాల విద్యార్థులను కూర్చొబెట్టారు. ఫొటోలు తీస్తున్న విషయం తెలుసుకొని వారిని తరగతి గదుల్లోకి పంపించివేశారు. నాగరాజుపేటలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్లు ఇళ్ల స్థలాల కోసం పలువురు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ సుశీలమ్మ, డీఈ తులసీకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక, కార్పొరేషన్ కార్యదర్శి చెన్నుడు, డీఈ శ్రీనివాసులు, ఆర్ఓ విజయ్‌భాస్కర్ గౌడ్, మునికుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ముత్రాసుపల్లె జన్మభూమి సభలో జనం కోసం ఎదురు చూస్తున్న అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రజల సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమన్ అన్నారు. 2వ డివిజన్ దేవునికడపలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మంజూరైన కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను అందజేశారు. టీడీపీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు అమీర్‌బాబు, నగర అధ్యక్షుడు జిలానీబాషా, బాలక్రిష్ణ యాదవ్, సుబ్బలక్షుమ్మ పాల్గొన్నారు.

ఇంటి స్థలానికి దరఖాస్తు చేయండి... రేపే మంజూరు చేయిస్తాం

నబీకోటలో నిర్వహించిన జన్మభూవి కార్యక్రమంలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని పలువురు మహిళలు అధికారులను,నేతలను నిలదీశారు. నాలుగేళ్లుగా అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయలేదంటూ 42వ డివిజన్ కార్పొరేటర్ చల్లా రాజశేఖర్ కూడా ప్రభుత్వాన్ని విమర్శించారు . దీనిపై విశ్వనాథరెడ్డి జోక్యం చేసుకుంటూ ఈ రోజు దరఖాస్తు చేస్తే రేపే ఇంటి స్థలం మంజూరు చేయిస్తామంటూ బీరాలు పలకడంతో అక్కడున్నవారంతా నోరెళ్లబెట్టారు. నాలుగేళ్లుగా ఇవ్వని వారు ఒక్కరోజులోనే ఇస్తారంటే ఎలా నమ్మాలంటూ గుసగుసలు పోయారు. ఎంఈ చెన్నకేశవరెడ్డి, డీఈఈ కరిముల్లాఖాన్, కార్పొరేటర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ జమాల్‌వలీ పాల్గొన్నారు.


ముత్రాసుపల్లెలో కుర్చీల్లో కుర్చొని ఆడుకుంటున్న విద్యార్థులు


నబీకోటలో.. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అడుగుతున్న మహిళలు

ఆర్టీసీ ఎండీని కలిసిన ఎన్ఎంయూ నేతలు


ఆర్టీసీ ఎండీని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న శివారెడ్డి

కడప అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ మాలకొండయ్యను విజయవాడలో బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ శివారెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కడప రీజనల్ పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈయనతో పాటు ఎన్ఎంయూ రాష్ట్ర నాయకులు పీవీ రమణారెడ్డి, నేతలు పాల్గొన్నారు.

త్రీఫేస్ కరెంటు సరఫరా చేయాలి

కడప వైఎస్సార్ సర్కిల్: నగర పరిధిలోని 15వ డివిజన్ ఇందిరానగర్‌లో త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని ఆర్‌సీపీ నగర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరానగర్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్‌శాఖ ఏఈకి వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరానగర్ ఏర్పడి దాదాపు పదేళ్లవుతున్నా నేటికీ కరెంటు కష్టాలు తీరలేదన్నారు. ఆర్‌సీపీ నాయకులు విజయ్‌కుమార్, ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు, మేయర్‌కు కృతజ్ఞతలు


పార్టీ అధ్యక్షుడు సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, అంజద్‌బాషాలకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న శివకుమార్‌రెడ్డి

కడప కార్పొరేషన్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించడంపై వల్లూరు ఎంపీపీ తనయుడు శివకుమార్‌రెడ్డి ఆ పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కడపలోని పార్టీ కార్యాలయంలో ఆయన వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంటు అధ్యక్షుడు కె. సురేష్‌బాబు, కమలాపురం, కడప ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, ఎస్‌బీ అంజద్‌బాషాలకు పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పదవి ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, కమలాపురం సమన్వయకర్త దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మలకుంట శివశంకర్, ఆర్‌వీఎస్ రెడ్డి, జెడ్పీటీసీ వీరారెడ్డి, పి. సునీల్ పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

కడప కార్పొరేషన్: పాలెం పాపయ్య వీధిలోని యాఫియా క్లీనిక్‌లో ఎముకల సాంద్రత, కీళ్ల నొప్పుల ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జనవికాస్ సేవా సమితి అధ్యక్షుడు తాహీర్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ అమీర్‌బాషా ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించి, కీళ్ల నొప్పులకు చికిత్స చేస్తారని, అనంతరం మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

వైఎస్సార్ జిల్లా | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

ప్రభుత్వ కార్యక్రమమా.. పార్టీ కార్యక్రమమా..?

ఒంటిమిట్ట: రౌడీ షీటర్లను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించి వేదికలపై కూర్చో పెట్టడం తీవ్ర అభ్యంతరకరమని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు. పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్న వేదిక పైనే లక్షలాది మంది ప్రజలు ఎన్నుకున్న ప్రజానాయకుడు, పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి మాట్లాడుతుండగా రౌడీషీటర్ అయిన టీడీపీ కార్యకర్త విజయ్ కుమార్ మైకు లాక్కోవడం అధికార పార్టీ దురహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలను వేదికలపై కూర్చోపెట్టి సభలు నడపడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమని తెలిపారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 90శాతం పూర్తి చేసిన ప్రాజెక్టులను ఇప్పటి ప్రభుత్వం 10శాతం పనులు మాత్రమే చేసి తామే పులివెందులకు నీళ్లు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఒక వేదికపై ఎంపీ స్థాయి ప్రజా ప్రతినిధినే టీడీపీ నాయకులు అవమాన పరిస్తే సమస్యలపై సామాన్య ప్రజలు మాట్లాడితే వారి పరిస్థితి ఏంటి? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు.

జన్మభూమిని బహిష్కరించిన తెలుగుతమ్ముళ్లు

రాజంపేట: రాజంపేట మండలంలోని పోలి గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి–మన ఊరును అధికారపార్టీకి చెందిన తెలుగుతమ్ముళ్లు బహిష్కరించారు. వీరితోపాటు జన్మభూమి కమిటీ సభ్యులు కూడా గ్రామసభకు హాజరుకాలేదు. ఈమేరకు తెలుగుదేశంపార్టీ పోలి గ్రామకమిటీ అధ్యక్షుడు పీవీకే రవీంద్రకుమార్, కార్యదర్శి పి.వెంకటేశ్వర్లునాయుడు, జన్మభూమి కమిటీ సభ్యుడు జీవీ రమణరాజు, పార్టీ సీనియర్ నాయకుడు వై.కృష్ణయ్యనాయుడు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి సభకు సంబంధించి కమిటీకి, పార్టీ నాయకులకు అధికారులు సమాచారం ఇవ్వలేదన్నారు. మౌలిక వసతులు, సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన స్థానిక ప్రజలకు నిరాశే ఎదురైంది. గత కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకున్న స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఇటీవల పార్టీలో చేరిన వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వడంతో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో తాగునీరు, రేషన్‌కార్డులు, వీధిలైట్లు వంటి సమస్యలు పట్టిపీడిస్తున్నాయని, కాబట్టి మళ్లీ ఒక విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించాలని వారు కోరారు.


దుస్థితిలో దిగువసగిలేరు ప్రాజెక్టు

నిర్లక్ష్యం నీడన ఎల్ఎస్‌పీ

- అభివృద్ధికి నోచుకోని దిగువ సగిలేరు ప్రాజెక్టు
- కుంగిపోయి బీటలు బారిన కట్ట, కూలే స్థితిలో గది
- నీటితో కళకళలాడాల్సిన ప్రాజెక్టులో పిశాచుల్లా కంపచెట్లు
- భర్తీచేయని సిబ్బంది పోస్టులు
- దృష్టి పెడితే ఓ మంచి పర్యాటక కేంద్రం

పోరుమామిళ్ల:

నియోజకవర్గానికి వరప్రసాదినిగా ఉన్న దిగువ సగిలేరు ప్రాజెక్టు నేడు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రభుత్వం, అధికారులు, నాయకులు ఎవ్వరూ ప్రాజెక్టు అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడంతో రోజు రోజుకు పరిస్థితి దిగజారిపోతోంది. షట్టర్ల వద్ద నిర్మించిన గది ఏ క్షణంలో కూలుతుందో అన్నట్లుగా ఉంది. డ్యామ్ పైకి పోయే మెట్ల ప్రాంతం బీటలు బారింది. అక్కడ కట్ట కుంగిపోయింది. నీటితో కళకళలాడాల్సిన ప్రాజెక్టు కంపచెట్లతో ప్రేత కళ కనిపిస్తోంది. ప్రాజెక్టు లోతట్టులో కనుచూపు మేర కంపచెట్లు మినహా మరేమీ కనిపించని స్థితి. నాలుగు దశాబ్దాల పాటు ప్రాజెక్టు చూసేందుకు వచ్చేవారికి కనువిందు చేస్తూ చక్కని పర్యాటక ప్రదేశంగా ఉన్న మోడల్‌రూమ్, పచ్చనిచెట్లు, వరదలో కనుమరుగయ్యాయి. మళ్లీ మోడల్ రూమ్ నిర్మించినా ఆలనాపాలనా లేక ప్రజలు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రాజెక్టు దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. 1954లో నిర్మాణం మొదలై, 1959లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా బి.కోడూరు, బద్వేలు మండలాల్లో 32 చెరువులకు నీరందించి తద్వారా 10 వేల ఎకరాలకు పైగా పొలానికి ప్రయోజనం చేకూర్చుతోంది. 1996 వచ్చిన భయంకర వరద కారణంగా ప్రాజెక్టు కట్ట ఛిన్నాభిన్నమైంది. అంతటి వరద భీభత్సంలో కట్ట ఆనవాల్లు కూడా కనిపించలేదు. షట్టర్లు, ప్రాజెక్టు నిర్మాణం ఇసుమంత కూడా దెబ్బతినలేదు. అదీ అప్పటి కాంట్రాక్టర్, ఇంజనీర్ల నిజాయితీ.

మాయమైన భవనాలు, భర్తీకాని పోస్టులు

1998కి ప్రాజెక్టు కట్ట మరింత బలోపేతంగా పునరుద్ధరించబడినా ఆ తరువాత ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అంతకు ముందు ఇంజనీర్లు, కార్యాలయాలు, సిబ్బంది క్వార్టర్స్‌తో ఈ ప్రాంతం చక్కగా ఉండగా, ఆ తరువాత అన్నీ మాయమయ్యాయి. ఏ అధికారీ ఇక్కడ ఉండటం లేదు. కార్యాలయ భవనాలు, నివాస భవనాలు కూలిపోయాయి. కింది స్థాయి సిబ్బంది 12మందిలో కొందరు చనిపోగా, మరికొందరు రిటైర్ కాగా ఒక్కరే మిగిలారు. ఆ పోస్టులు మళ్లీ ఇంతవరకు భర్తీ చేయనేలేదు. దీనిపై ఏ ఒక్కరూ స్పందించలేదు. నీటిపారుదలశాఖ అధికారులను ఎప్పుడైనా అడిగినా ప్రభుత్వం 2004 తరువాత పట్టించుకోవడం లేదనే జవాబు చెబుతున్నారు.

కూలే స్థితిలో గది, బీటలు బారిన కట్ట

డ్యామ్ దగ్గర లోతట్టులో కట్ట ఆనుకుని ఓ గది నిర్మించారు. అధికారులు, నాయకులు వచ్చినపుడు ఆ గదిని విశ్రాంతికి, ఫలహారం తీసుకునేందుకు ఉపయోగించుకునేవారు. వాచ్‌మెన్ అక్కడే ఉండేవాడు. కట్ట కుంగడంతో ఆ గది బీటలు బారింది. కూలేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉంది.

మాయమైన పార్కు, పచ్చనిచెట్లు

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రాజెక్టు దిగువన సిబ్బంది క్వార్టర్స్, జనరేటర్ రూమ్, ప్రాజెక్టు ఏరియా నమూనా గది, అక్కడే ఓ చక్కని పార్కు నిర్మించారు. సెలవు దినాల్లో, ప్రాజెక్టుకు కొత్తనీరు వచ్చినపుడు పరిసర గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో అక్కడికి వెళ్లి గడిపేవారు. వనభోజనానికి ఓ మంచి ప్రదేశంగా వినియోగించుకునేవారు. 1996లో వచ్చిన వరదల వల్ల అవన్నీ గల్లంతయ్యాయి. మోడల్‌రూమ్ నిర్మించారే కానీ, అక్కడ పార్కును అభివృద్ధి చేయడానికి ఎలాంటి కృషి జరగలేదు. అక్కడ మళ్లీ పూలచెట్లు, బెంచీలు, నీడనిచ్చే చెట్లు పెంచి పార్కు ఏర్పాటుచేస్తే ఓ పర్యాటక కేంద్రం రూపుదాల్చే అవకాశం ఉంది.


కట్టకుంగి బీటలు బారిన గది, మెట్లప్రాంతం


కంపచెట్లతో నిండిన లోతట్టుప్రాంతం

ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

ఆర్టీపీపీ(ఎర్రగుంట్ల): విద్యుత్ రంగాలైన ఏపీజెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ బుధవారం ఆర్టీపీపీలోని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. పవర్‌హౌస్ గేటు నుంచి సీఈ కార్యాలయం వరకు కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక చైర్మన్ పుల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థల్లోకి విలీనం చేసుకొని డిపార్ట్‌మెంటే నేరుగా జీతం ఇచ్చి, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అనుభవాన్ని వయస్సును పరిగణలోనికి తీసుకుని దశలవారీగా క్రమబద్ధీకరించాలని, విధి నిర్వహణలో ప్రమాదశాత్తు కార్మికులు మరణిస్తే రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సివిల్‌లో బిల్ కలెక్టర్లు మీటర్ రీడర్లుగా పనిచేసే వారికి పీస్‌రేట్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విద్యుత్ రంగంలో ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టే నిర్ణయాలను ఆపి వేయాలని డిమాండ్ చేశారు.



అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన ర్యాలీ చేస్తున్న కార్మికులు

మద్దతు తెలిపిన యూనియన్లు

ఆర్టీపీపీలో కాంట్రాక్ట్ కార్మికులు తమ డిమాండ్ల సాధనకు చేస్తున్న ఆందోళనకు ఆర్టీపీపీలోని వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్, ఏఐటీయూసీ, సీఐటీయూ, 1535 యూనియన్, 129 యూనియన్లు సంపూర్ణ మద్దతు తెలిపారు.

జన్మభూమిలో నిరసన

ప్రొద్దుటూరు టౌన్ : రెండో రోజు జన్మభూమి సభల్లో నిరసన గళం వినిపించింది. నెల రోజులుగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న చేనేతలకు ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు ఇవ్వకుండా జన్మభూమి సభలు పెట్టి ఏం చేయాలని వచ్చారని ఐదో వార్డు కౌన్సిలర్, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి అధికారులను, పాలకులను నిలదీశారు. అధికారుల చర్యలను నిలదీస్తూ ఆయన నల్లకండువ వేసుకుని నేలపై బైఠాయించారు. పింఛన్లు ఎప్పుడిస్తారో చెప్పకుండా సభను జరిపితే అడ్డుకుంటానని హెచ్చరించారు. అన్ని అర్హతలు ఉన్నాయని, విచారణ చేసిన డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చినా పింఛన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఫ్లోర్ లీడర్ పట్టు విడవకపోవడంతో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఎట్టకేలకు పింఛన్లను గురువారం మంత్రి ఆదినారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తామని ప్రకటించారు. దీంతో ఫ్లోర్‌లీడర్ సభకు నమస్కరించి తాను జన్మభూమి సభను బాయ్‌కాట్ చేస్తున్నానని చెప్పి వెళ్లిపోయారు. పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మల్లేల లింగారెడ్డిని మహిళలు సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నించారు.


చేనేతల పింఛన్లపై జన్మభూమి సభలో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి

అధికారుల నిలదీత

ఆరో వార్డుకు సంబంధించి జన్మభూమి సభను సరస్వతీ విద్యామందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్ యామిని మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రికి వెళ్లే పేదలకు సరైన వైద్యం అందడం లేదని చెప్పారు. కొద్ది రోజుల కిందట తానే వైద్యులకు ఫోన్ చేస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, కౌన్సిలర్ అని చెప్పిన తర్వాత మరో విధంగా మాట్లాడారంటే పేదలకు అక్కడున్న నర్సులు, వైద్యులు ఏవిధంగా సేవలు చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. వేదికపైకి వచ్చిన వృద్ధురాలు నరసమ్మ ఆస్పత్రిలో నరకం చూపిస్తున్నారని, కాన్పు అయితే డబ్బు ఇవ్వనిదే బయటికి పంపించడం లేదని అధికారుల ఎదుట వాపోయింది.

బతికుండగానే చంపేశారు

ఓ వృద్ధుడి ఆవేదన

గోపవరం : బతికుండగానే ఓ వృద్ధుడిని చనిపోయినట్లు అధికారులు నమోదు చేశారు. దీంతో పింఛను డబ్బులు ఆగిపోవడంతో ఆ వృద్ధుడు గత 5 నెలలుగా సంబంధిత అధికారులకు మొరపెట్టుకుంటునే ఉన్నాడు. చివరికి బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో తాను బతికే ఉన్నాను, తనకు రావాల్సిన పెన్షన్ ఇవ్వాలని అధికారులకు అర్జీ అందచేశాడు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని బేతాయపల్లెలో సిద్దు సుబ్బారెడ్డి, సిద్దు వెంకట సుబ్బారెడ్డి అని ఇద్దరు వృక్తులున్నారు. వీరిలో సిద్దు వెంకట వెంకట సుబ్బారెడ్డి ఐదు నెలల కిందట చనిపోయాడు. అయితే ఈయన స్థానంలో సిద్దు సుబ్బారెడ్డి చనిపోయాడని అధికారులు రికార్డుల్లో నమోదు చేయడంతో అప్పటి వరకు వస్తున్న పింఛన్ ఆగిపోయింది.

దళితుడననే పదేపదే అవమానిస్తున్నారు



కడప కోటిరెడ్డి సర్కిల్ : చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ విషయమై ఆహ్వానపత్రికలో తన పేరును 23వ స్థానంలో ముద్రించారని, ఇది తనను తీవ్రంగా అవమానించినట్లేనని జిల్లా పరిషత్ చైర్మన్ గూడూరు రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 6.30 గంటలకు ఎర్రగుంట్ల మండల రెవెన్యూ అధికారి తన ఇంటి వద్దకు వచ్చి ఆహ్వాన పత్రికను అందించడం ఏమాత్రం తగదన్నారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తనకు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వకపోవడానికి గల కారణాలను ఈనెల 4వ తేదీలోగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. లేని పక్షంలో ఆర్టీసీ బస్టాండు సర్కిల్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపడతానని హెచ్చరించారు.

రబీలో సింహభాగం బుడ్డశనగదే

- 94 వేల హెక్టార్లలో బుడ్డశనగ పంట సాగు
- సాధారణ సాగు కంటే అధికం
- ఇంకా సాగులోకి రానున్న వరి, వేరుశనగ, నువ్వుల పంటలు



బుడ్డశనగ పంట

కడప అగ్రికల్చర్:

ఐదారేళ్లతో పోల్చితే ఈ రబీ పంటల సాగు ఆశాజనకంగా ఉంది. అక్టోబరు నెలలో మొదటి 15 రోజులు జిల్లా అంతటా విస్తారంగా వానలు కురిశాయి. ఈ వర్షాలకు రబీ పంటల సాగు గణీయంగా సాగు కావడానికి ఊతమిచ్చింది. ఈ రబీ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 1,83,358 హెక్టార్లు కాగా ఇప్పటికి 1,43,197 హెక్టార్లలో పంట సాగైనట్లు వ్యవసాయశాఖ నివేదికలు చెబుతున్నాయి. రబీ సీజన్‌లో జిల్లాలో ప్రధాన పంటగా బుడ్డశనగను అత్యధికంగా 94,477 హెక్టార్లలో రైతులు సాగు చేశారు. వరి, వేరుశనగ పంటల సాగుకు సమయం ఉండడంతో ఈ సారి అంచనాకు మించి సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అక్టోబరులో సాధారణ వర్షపాతం 131.9 మిల్లీ మీటర్లుకాగా దాన్ని అధిగమించి 177.8 మిల్లీ మీటర్లు నమోదైంది. అలాగే నవంబరులో సాధారణ వర్షపాతం 93.4 మిల్లీ మీటర్లుకాగా 27.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. దీంతో ఆశించిన దానికంటే మించి పదును కావడంతో రైతులు ఎంతో ఆశతో వర్షాధారంగా మెజార్టీ పంటలను సాగు చేశారు. అయితే పులివెందుల, ముద్దనూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ డివిజన్లలో నవంబరు నెల చివరి వారంలోను, ఈ డిసెంబరు నెలలో ఆశించిన వర్షాలు కురవకపోవడంతో బుడ్డశనగ, జొన్న, పత్తి, మినుము, పెసర, ఉలవ పం టల్లో దిగుబడులు తగ్గే పరిస్థితులు కనిపిస్తున్నాయని వ్యవసాయాధికారులు అంటున్నారు.

రబీ సాగు సమాచారం...

రబీ సాధారణ సాగు విస్తీర్ణం :	1.83 లక్షల హెక్టార్లు
ప్రస్తుతం సాగైన పంటల విస్తీర్ణం :	1.43 లక్షల హెక్టార్లు
బుడ్డశనగ సాధారణ సాగు :	87 వేల హెక్టార్లు
సాగైన బుడ్డశనగ పంట విస్తీర్ణం :	94 వేల హెక్టార్లు
మిగతా పంటల సాగు విస్తీర్ణం :	10 వేల హెక్టార్లు

సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్న పంటలు:
వరి, వేరుశనగ, నువ్వులు, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు

గతేడాదిలో..

రబీ గతేడాది సాధారణ పంటల సాగు 1,83,358 హెక్టార్లుకాగా, వర్షాభావ పరిస్థితుల కారణంగా కేవలం 58,134 హెక్టార్లలో మాత్రమే అన్ని రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో ప్రధాన పంట బుడ్డశనగ 42,318 హెక్టార్లలో మాత్రమే సాగైంది. వేరుశనగ 3487 హెక్టార్లలో, ప్రొద్దుతిరుగుడు 1550 హెక్టార్లలోనే సాగైంది. ఆ ఏడాదిలో దిగుబడులు దారుణంగా పడిపోయాయి.

ఉక్కు ఉద్యమం అణచివేతకు కుట్రలు

కడప వైఎస్సార్ సర్కిల్: అక్రమ అరెస్టులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉక్కు ఉద్యమాన్ని అణిచి వేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 6లోగా ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా పులివెందుల జన్మభూమిలో పాల్గొనేందుకు వస్తుండగా, ఉక్కు ఉద్యమంపై ఎక్కడ నిలదీస్తారోనని ముందస్తుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం, ఉపాధ్యాయులు వెంకట్రామ్‌లను అరెస్టు చేయడం దారుణమన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతిసారి హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, రిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసి అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామి ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టే చర్యలు మానుకుని జిల్లా అభివృద్ధికి పాటుపడాలన్నారు.

ఆర్ట్స్ కళాశాల ఫలితాలు విడుదల



ఫలితాలను విడుదల చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్

వైవీయూ: కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో 2017 నవంబర్/డిసెంబర్‌లో నిర్వహించిన సెమిష్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ ఎన్. సుబ్బనరసయ్య విడుదల చేశారు. డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు బీఏలో 86 శాతం, బీకాంలో 89 శాతం, బీఎస్సీలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ఎం. రవికుమార్, సహాయ అధికారి పి. హరిప్రసాద్, ఎం. రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్‌సీపై ప్రభుత్వం స్పందించాలి



మాట్లాడుతున్న బాల గంగిరెడ్డి

కడప కోటిరెడ్డి సర్కిల్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పదో పీఆర్సీ బకాయిలను సత్వరమే చెల్లించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల గంగిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎస్టీయూ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విడతల వారీగా బకాయిలు చెల్లిస్తుండగా, ఏపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామన్నారు. అర్ధవేతన సెలవును నగదును మార్చే ఉత్తర్వులను 2010 నుంచి అమలులోకి రాకపోవడం ఉత్తర్వుల్లోని డొల్లతనాన్ని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తెలియజేస్తోందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు హరనాథ్‌బాబు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జీఓల అమలెక్కడ?

రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రిటైర్డ్ డీఎం ఆదినారాయణ

కడప అర్బన్: ఆర్టీసీలో రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వం జీఓ 138ని గత ఏడాది ఆగస్టు 8న విడుదల చేసిందని.. సదరు జీఓను ఆర్టీసీ ఉన్నతాధికారులు అమలు చేయకుండా తొక్కి పెడుతున్నారని రిటైర్డ్ డీఎం ఆదినారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి ఆర్థిక ఇబ్బందులే అనీ కుంటిసాకులు చెప్పడం దారుణమని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ సౌకర్యం లేదు.. కేంద్ర ప్రభుత్వం నామినల్‌గా రూ. 1000 మాత్రమే ఇస్తోందని... రెండేళ్లు వయో పరిమితి పెంచితే కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకోగలరని అందులో పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి తాము ఇచ్చిన జీఓ అమలు చేయడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కార్మికులు కోరుతున్నారని తెలిపారు.

పిల్లల బాగోగులపై శ్రద్ధ అవసరం

– జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి యూయూ ప్రసాద్



పర్యవేక్షక గృహం విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జి ప్రసాద్

లీగల్ (కడప అర్బన్): ప్రభుత్వ బాలుర గృహంలోను పిల్లలను బాగా చూసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి యూయూ ప్రసాద్ అక్కడి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన ప్రభుత్వ బాలుర గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భగా ఆయన మొదట ప్రభుత్వ పర్యవేక్షక గృహంను పరిశీలించారు. అక్కడున్న 10 మంది బాలుర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రభుత్వ బాలుర గృహంలో ఉన్న 63 మందిని పలకరించారు. ఆయా రిజిష్టర్‌లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర గృహంలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పిల్లల బాగోగులను బాగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ అన్నాజి, డిప్యూటీ సూపరింటెండెంట్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరికి 'పరివర్తన' చెక్కులు పంపిణీ

కడప అర్బన్: 'పరివర్తన' స్కీంలో భాగంగా పలువురు మాజీ మట్కా నిర్వాహకులకు వివిధ బ్యాంక్‌ల ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేశారు. వీరిలో ఇద్దరికి సీఎం చంద్రబాబునాయుడు పులి వెందుల బహిరంగ సభ అనంతరం చెక్కులు పంపిణీ చేశారు. వీరిలో వల్లూరుకు చెందిన కె. నాగూరు బాబుకు రూ. 2లక్షలు, ఎర్రగుంట్లకు చెందిన పి. వేణుగోపాల్‌కు రూ. 2 చెక్కులను అందుకున్నారు. మిగిలిన వారిలో చెన్నూరుకు చెందిన కె. శ్రీనివాసులుకు 1,21,000లు, ప్రొద్దుటూరుకు చెందిన జె. వెంకట రమణ, కడపకు చెందిన నాగ జమాల్, వేంపల్లికి చెందిన జి. నాగార్జునలకు ఒక్కొక్కరికి రూ. 2,00,000 చొప్పున రుణాలు మంజూరయ్యాయి. జిల్లా పోలీసు యంత్రాంగం మట్కా జూదాన్ని రూపుమాపేందుకు 'పరివర్తన' పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మట్కా పూర్తిగా మానేసిన నిర్వాహకులను గుర్తించి వారికి సబ్సిడీ రుణాలను ఇప్పించారు.

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్: విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జనరల్ సెక్రటరీ కె.శ్రీనివాసులు తెలిపారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బుధవారం డివిజనల్ ఇంజినీరు కార్యాలయంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థలోకి విలీనం చేసి నేరుగా జీతాలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనుభవాన్ని, వయస్సును పరిగణలోకి తీసుకుని దశల వారీగా క్రమబద్ధీకరించాలని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో విద్యుత్ కార్మికుల ఐక్యవేదిక ట్రెజరర్ ఎజ్రా, లలితమ్మ, జిల్లా కన్వీనర్ రమేష్, వైస్ చైర్మన్ గణేష్‌బాబు, కో కన్వీనర్ గురుప్రసాద్, ఇస్మాయిల్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి విద్యే ప్రధానం

సావిత్రిబాయి పూలే జయంతిలో వీసీ



మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ అత్తిపల్లి రామచంద్రారెడ్డి



హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

వైవీయూ: మహిళా అభ్యున్నతికి విద్య చాలా ప్రధానమని, చదువుకున్న మహిళ సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం వైవీయూలోని ఏపీజే అబ్దుల్‌కలాం కేంద్ర గ్రంథాలయ భవన సముదాయంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన వైస్ చాన్సలర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటి మహిళలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ స్త్రీ విద్యాభివృద్ధికి, నిమ్నవర్గాల అభివృద్ధికి సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశారన్నారు. వైవీయూ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, ఎంబీఏ విభాగం సహాయ ఆచార్యులు గంగయ్య మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయి పూలే చరిత్రలో నిలిచారన్నారు. వైవీయూ తెలుగుశాఖ సహాయ ఆచార్యులు వినోదిని మాట్లాడుతూ సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని సమాజ స్రవంతిలో భాగస్వామ్యం చేసేందుకు సావిత్రిబాయి పూ లే చేసిన కృషిని అందరూ గుర్తించాలన్నారు. అధ్యాపకులు ఆచార్య రామకృష్ణారెడ్డి, నజీర్‌అహ్మద్, చంద్రమతి శంకర్, సుభోష్, మునికుమారి, వైవీయూ బీసీ వెల్ఫేర్ అసోసియేష న్ ఉపాధ్యక్షుడు రాజాకుళ్లాయప్ప, హరికృష్ణ పాల్గొన్నారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra



వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు పె

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో...

ాంగిస్తా!


మెరిసిన సంతోషం


గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

సేఫ్‌గా..‘ముగ్గు’లోకి..!

మహిళలు, రోజువారీ కూలీలు, నిరుద్యోగులు, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశ ఉన్న వారిని గుర్తించి రూ.10వేలు చెల్లిస్తే వారంలో లక్ష రూపాయలు ఇస్తామని, పెన్షన్ రూ.50వేల దాకా వస్తుందని చెప్పి ఇందులోకి దింపుతున్నారు. ఒక వ్యక్తి రూ.10వేలు చెల్లించి ఇందులో చేరి మరో ఇద్దరిని రూ.10వేలు చొప్పున కట్టించి చేర్పించాల్సి ఉంటుంది. వారిద్దరినీ చేర్పించినందుకు మొదటి వ్యక్తికి రూ.2వేలు కమీషన్ లభిస్తుందని చెబుతారు. ఇద్దరికంటే ఎక్కువ మందిని చేర్పిస్తే ఒక్కొక్కరికి రూ.500 చొప్పున కమీషన్ వస్తుందంటారు. ఈ విధంగా చేరిన ముగ్గరికి సూట్ కుట్టించుకోవడానికి క్లాత్ పార్శిల్‌లో వస్తుంది. అదే మహిళలైతే మూడు చీరెలు వస్తాయి. ఈ పార్శిల్ ఎక్కడి నుంచి వచ్చిందో, దాని అడ్రస్ ఏమిటో దానిపై ఉండవు, కేవలం టు అడ్రస్ మాత్రమే ఉంటుంది. ఇలా ఒక్కొక్కరు ఇద్దరిద్దరినీ చేర్పించుకుంటూ పోతే కమీషన్ వస్తుందని చెప్పి నమ్మిస్తారు. వలసకార్మికులు, కూలీలకు నిలయమైన రామాంజనేయపురం వంటి ప్రాంతాల్లో ఈ దందా ఎక్కువగా సాగుతోంది. న్యాయవాది, విలేకరినని చెప్పుకొనే ఓ వ్యక్తి, మాజీ సైనికుడినని చెప్పుకొనే మరో వ్యక్తి టీం లీడర్లమని, జిల్లా బాధ్యులం తామేనని ప్రకటించుకొని దీనిని నడుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.వలలో పడిన వారందరినీ ఒకచోటికి పిలిపించి మాటలతో మభ్యపెట్టడం వీరి పత్యేకత. ఈ సమావేశంలో సూట్ వేసుకున్నవారు వేదికపైకి వచ్చి తాను లక్ష రూపాయల ఉద్యోగాన్ని వదిలి ఇందులో చేరానని చెబుతాడు. మరో వ్యక్తి మిలటరీ ఉద్యోగాన్ని వదిలేసి వచ్చానని నమ్మిస్తాడు. ఇలా మాయమాటలు చెప్పి రూ.10వేలు కట్టించి ఇందులోకి లాగుతారు.

బౌన్స్ అవుతున్న చెక్కులు

ఈ ఆన్‌లైన్ సంస్థలో చేరిన వారికి కమీషన్ అంతా ఎప్పటికప్పుడు బ్యాంకు ఖాతాలోనే పడుతుందని చెబుతారు. 3 నెలలుగా చాలా మందికి కమీషన్ బ్యాంకులో పడలేదు. దీంతో అనుమానమొచ్చిన కొందరు టీం లీడర్లను నిలదీయగా వారి ఒత్తిడి భరించలేక చెక్కులిచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం టీం లీడర్లు ఆదృశ్యమయ్యారు, వారు ఇచ్చిన చెక్కులు బౌన్స్ కావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. తాము కట్టిన రూ.10వేలు పోవడంతోపాటు కమీషన్ కూడా రాకపోవడంతో చాలామంది అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. ఆనవాళ్లు ఎవరికీ దొరక్కుండా, ఇంటెలిజెన్స్ వ్యవస్థకు చిక్కకుండా వీరు సాగించే అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని బాధితులు కోరుతున్నారు. నిర్వాహకులు అధికారపార్టీ ముఖ్యనేత బంధువులమని చెప్పుకుంటుండటంతో, దాడులు చేస్తారనే భయంతో వీరిపై ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఉంది.

ఈ వ్యవహారం బయటకు పొక్కి దావానలంలా వ్యాపిస్తుందనేంతలో అధికార పార్టీకి చెందిన నేతలు కలుగజేసుకుని, ఏకంగా ఓ ప్రధాన పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులో ఉన్న వారిని తప్పించినట్లు, పెద్ద మనుషుల సమక్షంలో తామే పరిష్కరించుకుంటామని ఫిర్యాదు దారులకు నచ్చచెప్పినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పోలీసు ఉన్నతాదికారులు కలుగజేసుకుని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలు ప్రస్తావించేందుకే జన్మభూమి

▶ మొదటిపేజీ తరువాయి

కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆ మహానేత హయాంలో ఐజీ కార్ల్‌ను రూ.300కోట్లతో నిర్మాణం చేశారన్నారు. ఐజీ కార్ల్‌లో 7లక్షల చదరపు అడుగుల నిర్మాణ స్థలం ఉందన్నారు. ఆయన మరణానంతరం అది నిరుపయోగంగా ఉందన్నారు. 7లక్షల చదరపు అడుగుల్లో కేవలం 10శాతం 70వేలచదరపు అడుగులు మాత్రమే వినియోగంలో ఉందన్నారు. అలాగే వైఎస్ రాజశేఖరరెడ్డి ఇండోర్ స్టేడియం నిర్మించారని.. ఆయన మరణానంతరం దానికి సంబంధించి శ్లాబ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2012శనగ పంట బీమా దాదాపు జిల్లాలో 20వేలమంది రైతులకు రూ.100కోట్లు పెండింగ్‌లో ఉందన్నారు. 2016 రబీ సీజన్‌కు సంబంధించి ఐసీఐసీఐ బీమా కంపెనీ రైతులను అయోమయంలోకి నెట్టిందన్నారు. 2400మందికి చెందిన డేటా ఎంట్రీ విషయంలో అధికారులు తప్పు చేయడంవల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటనన్నింటి గురించి జన్మభూమి గ్రామసభలో ప్రస్తావించాలనుకుంటే మైక్ కట్ చేశారన్నారు. జన్మభూమి సభలు కోట్లాది రూపాయల ప్రజా ధనంతో నిర్వహిస్తున్నారని.. అలాంటి సభలను తెలుగుదేశం పార్టీ మీటింగ్‌గా జరుపుకుంటోందని పేర్కొన్నారు. జన్మభూమి – మా ఊరు గ్రామసభకు వెళ్లాలనుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితోపాటు ఇతర నాయకులపై పోలీసులు ఆంక్షలు విధించారు.


డీఎస్పీ, సీఐలతో చర్చిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

అంతకముందు పోలీసులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అడ్డుకోవడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీసులను నిలువరించారు. జై జగన్.. జై అవినాష్‌రెడ్డి నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. దీంతో ఎంపీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ అందరూ సంయమనం పాటించాలని.. గ్రామాల్లో మనం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావించడానికే జన్మభూమి సభకు వెళుతున్నానని.. ఎవరూ ఆవేశాలకు లోనుకావద్దని చెప్పారు.

మంత్రుల ఆపసోపాలు

▶ మొదటిపేజీ తరువాయి

ఇక్కడ ముఠా రాజకీయాలు నడిచేవని, వాటిని తాను రూపుమాపడానికి శ్రమించానన్నారు. ప్రతి రెండు నిమిషాలకొకసారి ఇక్కడి ప్రజలు ఆలోచించండి అంటూ మాట్లాడారు. ముఖ్యమంత్రి వద్ద మార్కులు కొట్టేయడానికి నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు మాట్లాడుతూ రైతులు సాగునీటి కోసం హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి వచ్చి బాధను చెప్పగానే ఒక్క చీనీ చెట్టు కూడా ఎండకుండా నీరు ఇచ్చామని చెప్పారు. ఇదే సందర్భంలో నీటి విడుదల చేస్తుంటే లష్కర్లా పని చేస్తున్నారని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారని తెలిపారు. నీళ్లిచ్చేది దేవుడైతే గేట్లెత్తే లష్కర్లమైన మేం దేవుళ్లమని కితాబు ఇచ్చుకున్నారు. పట్టిసీమతో ఉపయోగంలేదని జగన్ అన్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా పులివెందుల టిక్కెట్ సాధించుకోవడానికి శాసనమండలి మాజీ డిప్యూటీ వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ఈ ప్రాంత విషయాలు పట్టని నాయకుడు రాష్ట్ర సమస్యలను ఎలా తీరుస్తాడని ఆరోపించారు. గండికోట నుంచి ఐదు ఎత్తిపోతల పథకాల ద్వారా కృష్ణాజలాలను చిత్రావతికి తరలిస్తున్నారు. దీనికి సూచికగా అక్కడ ఏర్పాటు చేసిన ఐదు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ఐదు శిలాఫలకాలను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఫోటో ఎగ్జిబిషన్, ఎత్తిపోతల పథకాల మ్యాప్‌లను పరిశీలించారు. నీటిపారుదల శాఖ ఎస్ఈ వరదరాజులు, ఈఈ వెంకట్రామయ్య, సీబీఆర్ ఈఈ కిరణ్‌కుమార్, ఆర్డీఓ నాగన్న, తహశీల్దార్ ఎస్ఎం ఖాసీం, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తప్పులు లేకుండా రాయడంతోనే సగం విజయం..



ఆంగ్లంలో స్పెల్లింగ్స్ తప్పులు లేకుండా రాయడం నేర్చుకుంటే సగం విజయం సాధించినట్టే. ముందుగా విద్యార్థులు ఇంగ్లీషు పట్ల ఉన్న భయాన్ని వీడాలి. కాంప్రెహెన్షన్ ప్యాసెజ్‌లను రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలి. తొలుతగా బాగా వచ్చినవి రాయాలి. వీలైనంత వరకు క్రమ పద్ధతిలో ప్రశ్నసంఖ్యలను స్పష్టంగా రాయాలి. ఓవర్‌రైటింగ్, కొట్టివేతలు లేకుండా స్పష్టంగా రాయాలి. స్టోరీరైటింగ్, లెటర్, డైలాగ్, స్క్రిప్ట్ ఫార్ స్పీచ్, పేరాగ్రాఫ్ డిస్క్రిప్షన్, డైరీ వంటివి 2 లేక మూడు పేరాల్లో రాయాలి. తగినంత విశ్రాంతి తీసుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలి. **– గునిశెట్టి శ్రీనివాసులు, ఆంగ్లభాషా నిపుణులు, జెడ్పీ హైస్కూల్, నందిమండలం**

సూత్రాలతో సమస్యల సాధన సులువు..



గణితంలో సూత్రాలపై పట్టు సాధిస్తే ఎటువంటి సమస్యలనైనా సులువుగా సాధించవచ్చు. వాస్తవసంఖ్యలు, సమితులు, క్షేత్రసమితిపై శ్రద్ధచూపాలి. కోణాలపై అవగాహన ఉంటే త్రికోణమితిలో మంచి మార్కులు సాధించవచ్చు. వీటితో పాటు బహుపదులు, వర్గసమీకరణల నుంచి గ్రాఫ్‌పై దృష్టి సారించాలి. స్పర్శరేఖలు, ఛేధన రేఖల అధ్యాయం నుంచి థేల్స్ సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం వాటి అనువర్తనాలపై అవగాహన పెంచుకోవాలి. **– పి.వి. సుబ్బారెడ్డి, గణితశాస్త్ర నిపుణులు, మున్సిపల్ హైస్కూల్ (మెయిన్), కడప**

పటములకు ప్రాధాన్యత ఇవ్వాలి..



జీవశాస్త్రంలో పటములకు ప్రాధాన్యత ఉంది. పటములను నిశితంగా పరిశీలించడం వలన భాగాల పేర్లు, జతపరచడం, సూచించడం సులువు అవుతుంది. జన్యుశాస్త్రం, అనువంశికతకు సంబంధించిన పున్నెట్ స్క్వేర్, పట్టికలను అభ్యాసం చేయాలి. సీసీఈ పద్ధతిలో విద్యార్థిలోని సృజనాత్మకతను పరీక్షించేలా ప్రశ్నపత్రం ఉంటుంది. జీవశాస్త్ర ప్రాముఖ్యత, వాటి నిజజీవిత ఉపయోగంపై అవగాహన పెంచుకోవాలి. **– గజేంద్రనాథరెడ్డి, జీవశాస్త్ర నిపుణులు, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు**

పంతం.. పది సొంతం

సబ్జెక్టుపై పట్టు సాధించడమే మార్కులకు తొలిమెట్టని పలువురు విషయ నిపుణులు పేర్కొన్నారు. పది పరీక్షల్లో సులువుగా ఉత్తమ జీపీఏ సాధించాలంటే చక్కటి ప్రణాళిక, సమయపాలన చాలా ముఖ్యమని.. ఇందుకోసం విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ.. విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని నింపేయత్నం చేశారు.. దీంతో విద్యార్థులు పది పరీక్షల పట్ల ఉన్న ఆందోళన, భయం పోయేలా సదస్సు సాగిందని.. థ్యాంక్స్ టు.. సాక్షి.. అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

- ✦ ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు
- ✦ సమయపాలన ముఖ్యం
- ✦ ప్రశ్నపత్రం బాగా చదవడం కీలకం
- ✦ సాక్షి ఆధ్వర్యంలో పది అవగాహన సదస్సులో విషయనిపుణులు



మాట్లాడుతున్న కడప నగరపాలక విద్యాధికారి కె.వి. సుబ్బారెడ్డి



పాఠశాల హెచ్‌ఎం నాగమణి



కడప మున్సిపల్ హైస్కూల్ (మెయిన్)లో 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన 'పది' అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

విషయ అవగాహనకు పెద్దపీట..

భౌతిక రసాయన శాస్త్రాలలో విషయ అవగాహనకు 40 శాతం మార్కులు ఉంటాయి. దీంతో పాటు ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం, ప్రయోగాలు, క్షేత్రపరిశీలనలు, సమాచార సేకరణ, ప్రాజెక్టుపని, చిత్రాలు గీయడం, నమూనాల తయారీ, అభినందన, విలువలు, నిజజీవిత వినియోగం అంశాలకు ప్రాధాన్యత క్రమంలో చోటు కల్పించాలి. 4మార్కుల ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాలలో పూర్తి చేయాలి. **– బి. గంగాధర్, ఫిజికల్ సైన్స్ నిపుణుడు, జెడ్పీహైస్కూల్, చిన్నమాచుపల్లె, చెన్నూరు**



కడప ఎడ్యుకేషన్/వైవీయూ : కడప నగరంలోని మున్సిపల్ హైస్కూల్ (మెయిన్)లో 'సాక్షి' ఆధ్వర్యంలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, పదికి పది జీపీఏ సాధించేందుకు సబ్జెక్టు నిపుణులచే అవసరమైన సూచనలు, సలహాలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరపాలక విద్యాధికారి కె.వి. సుబ్బారెడ్డి విచ్చేసి సదస్సు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే ముందుగా భయం వీడాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే స్నేహితుల్లాంటి ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఏ సబ్జెక్టుల్లో మార్కులు తక్కువ వస్తున్నాయో గుర్తించి దానిపై శ్రద్ధ వహించాలని సూచించారు. 'సాక్షి' దినపత్రిక సామాజిక బాధ్యతగా విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ పరీక్షల సమయంలో సన్నద్ధత ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి విద్యార్థి సమయపాలన పాటిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. పాఠశాలలో బోధన చేసే సమయంలో చక్కగా వినడంతో పాటు ఇంటి వద్ద బాగా సాధన చేయాలని సూచించారు. అనంతరం సబ్జెక్టు నిపుణులు పది ఫలితాల్లో చక్కటి మార్కులు పొందడం ఎలా.. ఏ అంశాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలి.. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులకు ఎలా స్కోరు చేయాలన్న అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. సభా కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయుడు టి. రవిశంకర్‌రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం పెంచింది..



సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుతో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. నిపుణులైన ఉపాధ్యాయులు చక్కటి సూచనలు చేయడం మాకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉంది. మంచి ఫలితాలు సాధిస్తానన్న నమ్మకం కలిగింది. **– టి. చందన, 10వ తరగతి విద్యార్థిని, కడప**

మార్కులు పెంచుకునేందుకు చక్కటి వేదిక..



పది ఫలితాల్లో చక్కటి మార్కులు పొందేందుకు ఈ సదస్సు మాకు ఎంతగానో ఉపయోగపడింది. ఏఏ అంశాల్లో మేము దృష్టిసారించాలో స్పష్టంగా అర్థమయ్యేలా వివరించారు. పదికి పది జీపీఏ సాధిస్తానన్న నమ్మకం ఏర్పడింది.
– జి. ప్రీతి, 10వ తరగతి విద్యార్థిని, కడప

హ్యాట్సాఫ్ టు సాక్షి..



సాక్షి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సు మాకు ఎంతో ఉత్తేజాన్ని నింపింది. సబ్జెక్టుకు సంబంధించిన విషయాలతో పాటు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో.. మాలో ప్రేరణ నింపేలా సాగిన ఈ సదస్సును నిర్వహించిన సాక్షికి హ్యాట్సాఫ్.. 10కి 10 జీపీఏ సాధిస్తానన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. **– బి. యామిని, 10వ తరగతి విద్యార్థిని, కడప**

కొత్త విషయాలు తెలుసుకున్నాం..



చాలా సబ్జెక్టులకు సంబంధించి కొత్త విషయాలను తెలుసుకున్నాం. ప్రతిరోజూ మా ఉపాధ్యాయులు చెప్పే విషయాలతో పాటు నిపుణులు చెప్పిన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని పరీక్షలకు సిద్ధమవుతాం.
– షేక్ గౌసియా, 10వ తరగతి, కడప

దేనిపైన దృష్టిసారించాలో అర్థమైంది..



సబ్జెక్టుల్లో ఎక్కడ బలహీనంగా ఉన్నామో తెలిసింది. ఇక పై ఎక్కడ దృష్టి సారించాలో సదస్సులో నిపుణుల ద్వారా తెలుసుకున్నాం. మంచి మార్కులు పొందేందుకు సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు బాగా ఉపయోగకరంగా ఉంది.
– బి. రవి, 10వ తరగతి, కడప

అవగాహన వచ్చింది..



ఒకే చోట అన్ని సబ్జెక్టులకు సంబంధించి నిపుణులచేత బోధించడం మాకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంది. అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేందుకు ఈ సదస్సు ఉపయోగపడింది. నిపుణులు చెప్పిన అంశాలను పాటిస్తే మార్కులు సులువుగా పొందవచ్చన్న అంశం అర్థమైంది. **– షేక్ చాంద్‌బాషా, 10వ తరగతి, కడప**

భయం వీడితే.. హిందీ సులువు..



హిందీ సబ్జెక్టు పట్ల భయం వీడితే సులువుగా మార్కులు సాధించవచ్చు. ముఖ్యంగా అర్థగ్రహిత ప్రతిక్రియ, అభివ్యక్తి సృజనాత్మకత, భాషా కీ బాత్ అన్న అంశాలపై దృష్టి సారించాలి. అర్థగ్రహిత ప్రతిక్రియలో పద్యభాగంలో రెండు అంశాలు, గద్య భాగంలో రెండు ప్యాసేజ్‌లు వస్తాయి. వీటి నుంచే మంచి మార్కులు పొందవచ్చు. **– విజయలక్ష్మి, హిందీ భాషా నిపుణురాలు, మున్సిపల్ హైస్కూల్ (మెయిన్), కడప**

పాఠ్యపుస్తకాలపైనే ప్రధానదృష్టి..



పాఠ్యపుస్తకాలపైనే విద్యార్థులు దృష్టిసారించాలి. బయట లభించే సమాచారం కంటే మంచి సమాచారం ఇందులోనే లభిస్తుంది. దీంతో పాటు విద్యార్థులకు చక్కటి దస్తూరి, దోషాలు లేకుండా ప్రతి పదానికి సందు వదులుతూ రాయాలి. లేఖలో నియమాలు పాటించాలి.
– డా. జి.వి. సాయిప్రసాద్, తెలుగు భాషా నిపుణులు, ఎంపీయూపీ పాఠశాల, కొలుములపల్లె, సీకే దిన్నె

మ్యాప్‌పాయింటింగ్, చిత్రాలను పరిశీలించాలి..



సాంఘిక శాస్త్రంలోని పాఠ్యాంశాల్లోని ముఖ్యాంశాలను నోట్ చేసుకోవాలి. పట్టికలు, గ్రాఫులు, చిత్రాలను సునిశితంగా పరిశీలించాలి. మ్యాపుల అధ్యయనం కొనసాగించాలి. బిట్స్, అబ్రివేషన్స్, కాలక్రమాలను పరిగణలోకి తీసుకోవాలి. జనాభా పట్టణీకరణ, నైసర్గిక స్వరూపం, జలవనరుల పరిశీలన, భారతదేశం–తీరాలు, నగరాలు, పర్వతాలు, నదులు, పంటలు ముఖ్యం. **– మిట్టా కేశవరెడ్డి, సాంఘికశాస్త్ర నిపుణులు, పెద్దచెప్పలి జెడ్పీ హైస్కూల్**

జవాన్
ఇది మా కల

వారంతా నవ యువకులు.. సైనికుడు అవ్వాలని ఒకరు... కుటుంబంతో పాటు దేశ రక్షణలో భాగస్వాములు కావాలని మరొకరు.. అరుదైన అవకాశాన్ని ఒడిసిపట్టుకోవాలని ఇంకొకరు కలలుగన్నారు.. తాము కన్న కలలు నెరవేర్చుకునే రోజు రానే వచ్చింది.. ఇంకేముంది వారిలో ఉత్సాహం ఉరకలేస్తోంది. సైనిక కల సాకారానికి తొలి అడుగు పడింది. కడపలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చారు. ఎంపికల్లో విజయమే లక్ష్యంగా తమ శారీరక ధారుడ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు అభ్యర్థుల మనోగతం. – కడప కల్చరల్





ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి వచ్చిన అభ్యర్థులు

దేశం కోసం



ఇంటికొకరు దేశంకోసం పాటుపడాలన్నది మా కుటుంబం ఉద్దేశం. దాంతో నేను ఆర్మీ ఎంపికలకు వచ్చాను. దేశం కోసం ప్రాణాలు ఇవ్వడంలో ఎంతో తృప్తి ఉంది.

- వీరశివ, *మార్కాపురం, ప్రకాశం జిల్లా*

మంచి అవకాశం



ఈ ఉద్యోగం ద్వారా నా కుటుంబంతోపాటు దేశాన్ని కూడా రక్షించుకునే మంచి అవకాశం లభిస్తోంది. పెద్దలు ప్రోత్సహించడంతో ఎంపికలకు సిద్ధమై వచ్చాను.

- జి.రాజు, *గోరంట్ల, అనంతపురం జిల్లా*

అరుదైన అవకాశం



ఎంత చదివినా ఉద్యోగాలు లభించని ప్రస్తుత పరిస్థితిలో ఆర్మీ ఉద్యోగం అరుదైన అవకాశంగానే భావిస్తున్నాను. మంచి ఉద్యోగమని కుటుంబ సభ్యులు ప్రోత్సహించారు.

- సాయికుమార్‌రెడ్డి, *చెన్నెకొత్తపల్లె, అనంతపురం జిల్లా*

సైనిక వంశం



మా పెదనాన్న భారత సైన్యంలో హవల్దార్‌గా పనిచేశారు. నన్ను ప్రోత్సహించి ఆర్మీలో చేర్చేందుకు స్వయంగా ఈ ర్యాలీకి సిద్ధం చేసి తీసుకొచ్చారు.

- సయ్యద్ అబ్దుల్లా, *కొమ్మరోలు, ప్రకాశం జిల్లా*

కడప సినిమాలు



రవి :	హలో
ప్రతాప్ :	2 కంట్రీస్
రాజా (రహత్) :	ప్రాజెక్ట్
మురళి :	ఒక్కక్షణం
సుధ :	ఆక్సిజన్
తాహర్ :	సప్తగిరి ఎల్ఎల్‌బీ
అమీర్ :	టైగర్ జిందా హై
రమేష్ :	ఎంసీఏ
అప్సర :	రాజుగారి గది-2
ఎస్ఆర్ (సాయిబాబా) :	ఎంసీఏ

నగరంలో నేడు

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలు

కడప కార్పొరేషన్: కడప నగరంలోని 3, 14, 23, 33, 43 డివిజన్లలో జన్మభూమి– మా ఊరు కార్యక్రమం జరగనుందని ఇన్‌చార్జి కమిషనర్ శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 3వ డివిజన్‌లో రామాంజనేయపురం ఎస్టీ కాలనీ రాముని ఆలయం వద్ద, 14వ డివిజన్‌లో ఏఆర్‌పీ కాలనీ కమ్యునిటీ హాలు వద్ద, 23వ డివిజన్‌లో సాయిబాబా అనాథాశ్రమంలో, 33వ డివిజన్‌లో రెడ్‌క్రాస్ బిల్డింగ్ సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో, 43వ డివిజన్‌లోని రవీంద్రనగర్ గంగమ్మ గుడి వద్ద జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

మహిళా విద్యకు ఆద్యులు



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



సావిత్రిబాయిపూలేకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

కడప కల్చరల్:

మన దేశంలో ఆడపిల్లల పట్ల విపరీతమైన కట్టుబాట్లు అమలవుతున్న సమయంలో సావిత్రిబాయిపూలే మహిళా విద్యకు ఆద్యులుగా నిలిచి మార్గనిర్దేశం చేశారని బ్లడ్ టూ లివ్ సంస్థ వ్యవస్థాపకులు పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం గుంతబజారులోని రాస్ (రాష్ట్రీయ సేవా సమితి) పాఠశాలలో దార్శనిక బ్రహ్మ నవియ కృషి కార్ సంస్థ జిల్లా అధ్యక్షుడు నిత్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ పత్తి విస్సు రాయల్, సంస్థ సభ్యులు శివజ్యోతి, సాయి, సురేంద్ర, రాస్ ఉపాధ్యాయులు లలిత, పద్మావతి పాల్గొన్నారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

కడప వైఎస్సార్ సర్కిల్: సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగాసురేష్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మస్తాన్, అధ్యాపకులు రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు అంకుశం, క్రాంతి, ఈశ్వర్ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

కడప రూరల్: సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయమని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఓబయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి అన్నారు. బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. రాము, రాజశేఖర్ పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

కడప కోటిరెడ్డి సర్కిల్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సంఘం మహిళాధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షురాలు జయశ్రీ, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, నగర కమిటీ అధ్యక్షులు నాగరాజు, శివయ్య పాల్గొన్నారు.

సావిత్రిబాయి జయంతిని గౌరవించాలి

కడప కల్చరల్: భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతిని ప్రభుత్వం గౌరవించాల్సి ఉందని జేవీవీ జిల్లా సాంస్కృతిక విభాగ కన్వీనర్ ఏడీ దేవదత్తం అన్నారు. బుధవారం ఆలంఖాన్‌పల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాన్ని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని రమాదేవి, ఇతర ఉపాధ్యాయులు మాట్లాడారు.

నోటీస్ బోర్డ్

రేపటి నుంచి యోగా ధ్యాన శిక్షణ

కడప కల్చరల్: కడప నగరం పటేల్‌రోడ్డులోని విశ్వాత్మ పిరమిడ్ యోగా, ధ్యాన కేంద్రంలో శుక్రవారం నుంచి యోగా, ధ్యానాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు యోగా గురువులు జీవీ శేషారెడ్డి, ఊర్మిళాదేవి తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 8.00 గంటల వరకు ఈ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు 94404 24322 నెంబరులో సంప్రదించాలని కోరారు.

సీమ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేయాలి



కడప వైఎస్సార్ సర్కిల్: రాయలసీమ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేయాలని రాయలసీమ రైతు సంఘం నాయకుడు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని కోరుతూ కోటిరెడ్డి సర్కిల్‌లో ఆర్‌సీపీ చేస్తున్న దీక్షలు బుధవారానికి 181వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విభజన చట్టంలో తెలిపిన విధంగా జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని డిమాండ్ చేశారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?


పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకంద్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. **అనుబంధ విసర్జకావయవాలు**
i) **ఊపిరితిత్తులు:** CO_2, నీటి ఆవిరి
ii) **చర్మం:** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) **కాలేయం:** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) **పెద్దపేగు:** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) | Parent
Child | | Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these





3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి








ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి




F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL

SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

విజయమే లక్ష్యంగా...

- ప్రారంభమైన ఆర్మీ రిక్రూట్‌మెంట్
- ఉత్సాహంగా పాల్గొన్న యువత

కడప కల్చరల్ :

గుంటూరు ఆర్మీ ఎంపికల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, రాష్ట్ర యువజన సర్వీసులశాఖ, స్టెప్ కార్యాలయాల సహకారంతో బుధవారం స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఆర్మీ ఎంపికలు ప్రారంభమయ్యాయి. క్రమశిక్షణాయుతంగా ఈ ఎంపికలు దాదాపుగా ఆర్మీ అధికారుల పర్యవేక్షణలోనే సాగాయి. స్థానిక పోలీసులు కొద్దిమంది మాత్రమే ఈ ఎంపిక నిర్వహణలో పాల్గొన్నారు. నిర్వాహక శాఖల సిబ్బందిని కూడా ఎంపిక ప్రాంతానికి అనుమతించలేదు. తొలిరోజు ఎంపికల్లో భాగంగా నాలుగు వేల మంది అభ్యర్థులకు శరీర దారుడ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పరుగుపందెం, లాంగ్‌జంప్ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక విభాగం అధికారులు అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. తొలిరోజు ఎంపికలకు ప్రకాశం, అనంతపురం జిల్లాల నుంచి దాదాపు 4,174 మంది అభ్యర్థులు హాజరు కాగా, 610 మందిని అధికారులు ఎంపిక చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎంపికలు నిర్వహిస్తారని తెలియడంతో అభ్యర్థులు నిద్రమానుకుని స్టేడియం పరిసరాల్లో వేచి ఉన్నారు. అధికారులు బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఎంపికల ప్రక్రియను చేపట్టారు. తొలిరోజు సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగాలకు ఎంపికలు ప్రారంభమయ్యాయి. గురువారం ఇదే ఉద్యోగాలకు చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల అభ్యర్థులకు ఎంపికలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో లైన్ డిపార్టుమెంట్ ప్రతినిధులు సీఐ భాస్కర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.



ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా బుధవారం మున్సిపల్ స్టేడియంలో లాంగ్ జంప్ చేస్తున్న యువకుడు



పుల్‌అప్స్ చేస్తున్న అభ్యర్థులు



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

7న జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలు

కడప స్పోర్ట్స్ : జిల్లా బాడీబిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన కడప నగరంలోని మిస్టర్ ఫిట్ జిమ్ సెంటర్ పై అంతస్తులో జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాడీబిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నూనె నగేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. యూనుస్‌బాషా ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8099237117 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రతిభ వెలికితీయడమే ధ్యేయం

- డైరెక్టర్ భగవన్నారాయణ
- ట్రిపుల్ ఐటీలో ఘనంగా యూత్ ఫెస్టివల్



యూత్ ఫెస్టివల్‌లో భాగంగా గీతాలు ఆలపిస్తున్న విద్యార్థినులు



ముగ్గులు వేస్తున్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

వేంపల్లె : విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలికితీయడమే ధ్యేయంగా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో యూత్ ఫెస్టివల్‌ను నిర్వహించినట్లు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ భగవన్నారాయణ తెలిపారు. స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలలో భాగంగా ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మూడు రోజులుగా విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్, పెయింటింగ్స్, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్, ముగ్గులు తదితర పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భగవన్నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక, వైజ్ఞానిక సాంస్కృతిక రంగాలలో రాణించడంతోపాటు వారిలోని నైపుణ్యాలను వెలికితీయడానికి యూత్ ఫెస్టివల్ పోటీలను నిర్వహించామన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఏఓ అమరేంద్రకుమార్ పంద్ర చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు కొనియాడారు. సమన్వయకర్తలు భాస్కరయ్య, అధికారులు భానుకిరణ్, ఎం.ఎన్.బ్రహ్మానందయ్య, మీనాక్షిదేవి, కోటేశ్వరి, వెంకటరమణ, శరవణన్, వెంకటేష్, శేషగిరి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

పులివెందుల రూరల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఎంఈఓ కార్యలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బట్టి చదువులు కాకుండా అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ శైలజ, ఎంఈఓ వీరారెడ్డి, నల్లపురెడ్డిపల్లె జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు పెద్దపీట

పులివెందుల రూరల్: జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని అనంతపురం జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ శ్రీనివాస కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన అన్ని విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా బోధనలు చేయాలన్నారు. కళాశాలలో కావాల్సిన మౌలిక వసతులపై చర్చించారు. అనంతరం కళాశాలలోని పరిపాలన భవనం, హాస్టల్స్, ల్యాబ్‌తోపాటు క్యాంపస్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవింద రాజులు, వైస్ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు. – సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు. – చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• **జ'గ'నానందం!**



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• **ప్రగతి సారథి నీవే**



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• **పోటెత్తిన అభిమానం**



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• **రాఖీ బంధం**



• **ఆప్యాయ పలకరింత**



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం



చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి